అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నవతెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక - జగిత్యాల జిల్లా

08 పేజీలు | బుధవారం 02 ఆగస్టు 2023 | www.navatelangana.com

'నవతెలంగాణ' ప్రారంభమై 8 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వరకూ 'ప్రజాశక్తి' పేరుతో వచ్చిన వార్తా దినపత్రిక స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'పేరుతో నవశకానికి నాంది పలికింది. 1981 ఆగస్టు 1 కంటే ముందు వరకూ వారపత్రికగా వచ్చిన ప్రజాశక్తి తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో దినపత్రికగా రూపుదిద్దుకొంది. మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో, ఆయన కృషితో ప్రజాశక్తి దినపత్రికగా తెలుగుప్రజల ముందుకు వచ్చింది. వారపత్రికకు సంపాదకత్వం వహించిన మోటూరు హనుమంతరావు దినపత్రికకూ సంపాదక బాధ్యతలు నిర్వహించారు. పాఠకుల ఆదరణతో, శ్రేయోభిలాషులు అందించిన సహాయ సహకారాలతో ప్రజాశక్తి పురోగమించి, తెలుగు పత్రికాలోకంలో ఒక ప్రత్యేక గూడును సంపాదించుకుంది. 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' నినాదంతో ఒక ధ్రువతారగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదనంతర పరిణామాల నేపథ్యంలో ప్రజాశక్తి ఆంధ్రప్రదేశ్‌కు పరిమితం అవగా ఈ రాష్ట్రంలో 'నవతెలంగాణ'గా కొత్తశకాన్ని ప్రారంభించింది. 'అనుదినం.. జనస్వరం' నినాదంతో ప్రజాశక్తి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆ లక్ష్యాన్ని సదా శిరోధార్యంగా మలుచుకుంది. సాధారణప్రజలకు హాని చేసే ఆర్థిక విధానాలను, రాజకీయ సిద్ధాంతాలను అధికారం సాధించడానికి కొన్ని శక్తులు అనుసరిస్తున్న మతోన్మాద ఎత్తుగడలను ఎప్పటికప్పుడు ఎండగడ్తోంది. దినపత్రికలు కేవలం వ్యూస్‌పేపర్‌లా కాదు.. న్యూస్ పేపర్‌లా ఉండాలన్న మాటల్ని ఆచరణలో చూపెడుతోంది. ఆ లక్ష్యసాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా వార్తాసేకరణ యంత్రాంగాన్నీ ఏర్పరుచుకుని ప్రజల సహాయంతో వార్తను సచిత్రంగా వేగంగా చేరవేయగల యంత్రాలను సమకూర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను విశ్లేషణయుక్తంగా పాఠకులకు అందించడాన్ని కొనసాగిస్తూనే, స్థానిక వార్తలకూ పెద్దపీట వేసింది. రాజకీయ భేదాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా వార్తావిలువ కలిగిన ప్రతి ఘటనా నవతెలంగాణ వార్తగా చూపెడుతూ వస్తోంది. తెలంగాణ గడ్డ నుంచి వెలువడుతున్న ప్రధానపత్రికల్లో 'నవతెలంగాణ' ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకుంది.

\- నవతెలంగాణ యాజమాన్యం



'అనుదినం.. జనం స్వరం'గా

పురోగమనిస్తున్న 'నవతెలంగాణ'



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేటి పరిస్థితుల్లో మీడియా కొంతపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు పత్రికలంటే జనం గొంతును వినిపించి.. పాలకుల మెడలు వంచి ప్రజాస్వామ్య, లౌకికవిలువలకు రక్షణ కవచంగా నిలిచాయి. ఆ రోజుల నుంచి గుక్కతిప్పు కోలేనంత వేగంగా, పాత్రికేయత కంటే పెట్టుబడిదే పైచేయిగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లిపోయింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మృగ్యం చేస్తున్న రోజులకు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే 'ప్రతి అక్షరం.. ప్రజల పక్షం' అన్న నినాదంతో 40ఏండ్లపైబడి ప్రజల గొంతుకను వినిపించిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకుని 'అనుదినం.. జనస్వరం' అంటూ స్వరాష్ట్రంలో 'నవతెలంగాణ'గా బయలుదేరి జనం గొంతుక నిలుస్తోంది. ఆర్థికంగా, అట్టడుగునున్న ప్రజల గొంతును వినిపిస్తూ నేడు 8 వసంతాలు పూర్తి చేసుకుంది.

- నిజాయితీ, నిబద్ధతతే పునాదులుగా పయనం
- ప్రజల దృష్టితోనే వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు
- ప్రజాస్వామ్యం, లౌకికవిలువలకు కట్టుబడే వార్తాకథనాలు
- ఆర్థికంగా, అట్టడుగున్నున్న ప్రజల గొంతుకగా నిలుస్తున్న వెలుగుదీపిక
- సెస్సేషనలిజానికి స్పేస్ ఇవ్వకుండా యథాతథంగా వార్తల ప్రచురణ
- 'ప్రజాశక్తి' వారసత్వాన్నిపునికి పుచ్చుకుని 8వసంతాలు పూర్తి చేసుకున్న పత్రిక

పత్రికారంగంలో భీష్మ పితామహులైన ఎం.చలపతిరావులాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయలేకపోతే పత్రికా స్వేచ్ఛ బతికిబట్టకట్టజాలదని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. వారి మాటలు అక్షర సత్యాలు. వారి ఆశయాలకు, ఆకాంక్షలకు భిన్నమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. పత్రికాముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవుచీటీ ఇచ్చిన బడా పరిశ్రమాధిపతులు జర్నలిజం ముసుగులో తమ ధనార్జనకు, పదవుల సంపాదనకు, ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియా సాధనాలను ఉపయోగించడం నేటి సంస్కృతిగా మారింది. మరోవైపు మీడియా యాజమాన్యాలు తమ విధేయతలనూ రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థితులూ నెలకొన్నాయి. ఇప్పుడున్న ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పుడంటే అప్పుడు మార్చుకొంటున్న దారిలోనే మీడియా సంస్థలూ నడుస్తున్నాయి. పర్యవసానంగా మీడియాలో వెలువడే పరస్పర విరుద్ధ వార్తలు, విశ్లేషణలు సామాన్య పాఠకులను గందరగోళానికి గురి చేస్తున్నాయి.

ప్రజల కోణంలోనే 'నవతెలంగాణ' ప్రయాణం

కోట్లు కుమ్మరిస్తేగానీ లభించని ఆధునిక టెక్నాలజీతో మూలమూలన ఉన్న పాఠకుడిని చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న కార్పొరేట్ మీడియా సంస్థలు తమ ముద్రణా కేంద్రాలు, పత్రికలను మోసుకెళ్లే వాహనాలు, వాటి ఖర్చుకయ్యే భారీ పెట్టుబడులు ప్రజల గొంతుకను వినిపించాలనుకునే సంస్థల పాలిట యమపాశాలయ్యాయి. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రింట్ ధరలపైనా పాలకులు టాక్స్‌లుపెంచారు. దీంతో పత్రికలు ముద్రించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే 'అనుదినం.. జనం స్వరం' అన్న ధ్యేయంతో 'నవతెలంగాణ' పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికీ స్పేస్ ఇవ్వకుండా వార్తలను యథాతథంగా ప్రజల దృష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు, వ్యాఖ్యానాలు అందిస్తోంది. కేవలం ప్రజలు, శ్రేయోభిలాషుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో 'నవతెలంగాణ' ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకునీ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది త్యాగాలకోర్చి ప్రజల గొంతును కాపాడేందుకు ఒక యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకుంటూ వస్తోంది.

ప్రజల పక్షాన నవతెలంగాణ వార్తలు



నవతెలంగాణ దినపత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథనాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం ఉంది. నవ తెలంగాణ పత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి విలేకర్లుకు సిబ్బందికి శుభాకాంక్షలు.

-పెగడపల్లి ఎస్సై సతీష్,

కార్మికులు, ఉద్యోగులు రైతుల పక్షన నిలుస్తోంది



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం ఏదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఏదో ఒక వర్గం కోసం పనిచేస్తున్నాయి వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు కార్మికులు ఉద్యోగులు రైతుల పక్షాన ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాల కతీతంగా ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుంది. నవ తెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి నవతెలంగాణ విలేకరులకు సిబ్బందికి వార్షికోత్సవ శు భాకాంక్షలు.

-కట్ట రాము రియల్ ఎస్టేట్

ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు



అనుదిన స్వరంగా ప్రజల సమస్యలను ప్రతిబింబించేలా కథనాలు రాస్తూ.... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తుంది. నవతెలంగాణ ప్రజలను చైతన్యవంతులుగా మారుస్తూ ప్రత్యేక కథనాలు శీర్షికలు ప్రచురిస్తూ కార్మిక వర్గానికి బాసటగా నిలుస్తున్న పత్రిక నవ తెలంగాణ నవ తెలంగాణ పత్రిక ఎనిమిదో వార్షికోత్సవం శుభాకాంక్షలు,

-జడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు,

ప్రజా సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ



సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు సమాజంలో అరాచకాలు అసమాన తల పైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పత్రిక ఉండాలని కోరుతున్నాం. నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

-ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి,

ప్రజలకు ఉపయోగపడేలా కథనాలు



ప్రజలలందరికీ ఉపయోగపడే మంచి, మంచి వార్తలు, కథనాలు రాయాలి. అప్పుడే ప్రజల పత్రికకు ఆధరణ వస్తుంది. నవతెలంగాణ దిన పత్రికలో కూడా అటువంటి వార్తలు రాస్తున్నారు. పత్రికను అందరికీ అందుబాటులో ఉంచాలి. నవతెలంగాణ పత్రికలో పని చేస్తున్న విలేకర్లు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-అంబటి లత పురుషోత్తం,
దూంపేట సర్పంచ్, కథలాపూర్ మండలం

నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శు భాకాంక్షలు



నవతెలంగాణ దినపత్రిక నిత్యం ప్రజలు, కార్మికులు, శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల, పాలకుల దృష్టికి తీసుకురావడంలో మంచి కృషి చేస్తోంది. సమస్యల పరిష్కారంలో ముందుబాగాన ఉంటుంది. వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

-చుక్క దేవరాజం, పీఏసీఎస్ చైర్మెన్

అప్రతిహతంగా అభివృద్ధి

- ఏ రంగంలో చూసినా మా సర్కార్ మార్క్ కనిపిస్తది
- సాగు రంగంలో దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాం
- మళ్లీ జిల్లాలో బీఆర్ఎస్ జెండానే ఎగురుతుంది
- స్థానిక సంస్థల బలోపేతంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రగతి
- జిల్లాలో పేదలకు కార్పొరేట్‌స్థాయిలో ప్రభుత్వ వైద్యసేవలు
- పేదల సం'క్షేమం'మే ధ్యేయంగా సాగుతున్న సర్కారు ప్రస్థానం
- జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత



బండోజు శ్రీకాంత్, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి, నవతెలంగాణ

రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివద్ధిని సాధిస్తూ ముందుకు సాగుతున్నాం. అప్రతిహతంగా కొనసాగుతున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో జగిత్యాల జిల్లా తనకంటూ ప్రత్యేకత నిలుపుకుంటూ అన్ని రంగాలలో అంతకుముందెన్నడూ లేని విధంగా గణనీయమైన అభివద్ధి సాధించింది. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం.. ఒకటా.. రెండా... లెక్కకు మించిన అద్భుతమైన పథకాలను, సంస్కరణలను మా ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది. దుక్కి దున్నింది మొదలుకొని పండిన ప్రతిగింజా కొనుగోలు చేసేదాకా అడుగడుగునా రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వం నిలిచింది. నిరంతరం ప్రజల సంక్షేమం గురించే తపించే బీఆర్ఎస్ జెండానే మళ్లీ ఎగురుతుందని చెబుతున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతతో 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ....

నవతెలంగాణ : జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, ప్రజాపాలనలో మీ అనుభవం?

జడ్‌పీ చైర్‌పర్సన్ : జిలా పరిషత్ చైర్మెన్‌గా తొలి మహిళా ప్రతినిధిగా బాధ్యతలు చూడటం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. మా అధినేత కేసీఆర్, మాకు అండదండగా ఉన్న ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన ఈ బాధ్యతను గురుతరగా నేరవేర్చాననే అనుకుంటున్నాను. నిత్యంప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రభుత్వ సహకారంతో నేను జడ్‌పీ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలోనే ఎన్నో అభివృద్ధి పనులు, ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడం ఎంతో ఆనందంగా ఉంది. ఒకప్పుడు అరకొర నిధులతో వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయగా.. స్వరాష్ట్రంలో అదీ మా అధినేత దూరచూపుతో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా 20రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసి సాగురంగంలో అనూహ్య మార్పులు తీసుకొచ్చాం. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న ముఖ్యమంత్రి పాలనలో రైతుల కళ్ళలో దీనత్వం తొలిగి, ధీరత్వం తొణికిసలాడటం కండ్లముందే కనిపిస్తోంది.

నవతెలంగాణ : మళ్లీ బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందనడానికి మీ ధీమా?

జడ్‌పీ చైర్‌పర్సన్ : ముఖ్యమంత్రి మానవీయమైన దక్పథం, నిర్మాణాత్మకమైన ఆలోచన, దార్శనికమైన ప్రణాళికా రచన, పారదర్శకమైన పరిపాలన వీటన్నిటి కలయిక అయిన 'తెలంగాణ మోడల్' నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలుస్తూ మన్ననలు పొందుతున్నది. ఆర్థిక మాంద్యం, కరోనా వంటి సంక్షోభాలు ఎదురైనప్పటికీ తట్టుకొని తెలంగాణ బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడింది. సంక్షోభ సమయాలలోనూ సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయగలగడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైంది. దీనంతటినీ ప్రజలు గమనించారు. గమనిస్తున్నారు. మా ప్రభుత్వ దార్శనికపాలనే మళ్లీ బీఆర్ఎస్ జెండానేఎగురుతుందని ధీమాగా చెప్పగలుగుతున్నాం.

నవతెలంగాణ : జగిత్యాల జిల్లాలో తీసుకొచ్చిన అభివృద్ధి, మౌలికమార్పులపై మీ స్పందన?

జడ్‌పీ చైర్‌పర్సన్: 'నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే దాశరథి మాటలు వాస్తవ రూపం దాల్చాలని ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. జిల్లాలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు స్థిరీకరణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పునరుజ్జీవన పథకం ద్వారా సుమారు 4 లక్షల 50 వేల ఎకరాలకు రోజుకు ఒక టిఎంసి ద్వారా సాగునీటిని సరఫరా చేయగలుగుతున్నాం. రైతుబంధు కింద జిల్లా రైతాంగానికి ఇప్పటివరకు రూ.1868 కోట్లు ముందస్తు పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాలలో నేరుగా అయ్యాయి. రైతుభీమా పథకం ద్వారా జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు వివిధ కారణాలతో అకాల మరణం చెందిన 3 వేలా 152 మంది రైతుల కుటుంబాలకు రూ.157.60లక్షలుబీమా పరిహారం అందింది. రాష్ట్రం ఏర్పడక ముందు జిల్లాలో 29 వేల 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 23 గోదాములు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రూ.31 కోట్లతో 52 వేలా 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల 14 ఆధునిక వ్యవసాయ గోదాములను కొత్తగా నిర్మించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి వ్యవసాయ క్లస్టర్ పరిధిలో రైతువేదికలను నిర్మించారు. గతంలో జిల్లాలో ఒక మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉండేవారు. ప్రస్తుతం జిల్లాలోని 71 క్లస్టర్ ల పరిధిలో రైతువేదికలను నిర్మించి, 71 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించారు. జగిత్యాల జిల్లాలో ప్రతి సంవత్సరం రూ.605 కోట్లను వెచ్చించి లక్షా 34 వేల 619 వ్యవసాయ బావులకు 24 గంటలు ఉచిత విద్యుత్ ను సరఫరా చేస్తున్నారు. మరోవైపు సౌభాగ్య స్కీం కింద 4 వేల 140 గహ సర్వీసులకు, 71 రైతువేదికలకు విద్యుత్ సదుపాయం కల్పించారు. 2600 మంది నాయిబ్రాహ్మణులకు, 1,726 మంది రజక వత్తుల వారికి కొత్త విద్యుత్ కనెక్షన్లను ఉచితంగా ఇచ్చి, నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు వాడుకోవడానికి రాయితీ అందుతోంది.

నవతెలంగాణ : విద్యారంగంలో ఏ మేరకు జిల్లాలో అభివృద్ధి జరిగింది?

జడ్‌పీ చైర్‌పర్సన్: జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్‌కాలేజీలు, 13 ఆదర్శపాఠశాలలు, 5 కస్తూరిబా, రెండు టీఎస్‌ఆర్‌జేసీ, ఐదు టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ, మూడు మహాత్మ జ్యోతిబాపూలె జూనియర్‌కాలేజీలు, 5 మైనార్టీ జూనియర్‌కాలేజీలు ఏర్పాటు చేసి పేదలకు ఉచిత విద్యనందిస్తున్నాం. మన ఊరు – మన బడి లో భాగంగా మొదటి విడతలోనే 145 ప్రాథమిక, 25 ప్రాథమికోన్నత, 104 ఉన్నత పాఠశాలల్లో రూ.116.33కోట్ల వ్యయంతో అన్నిరకాల మౌలిక వసతులనూ పునరుద్ధరించాం. గతేడాది జిల్లాలో ఒకటి నుంచి 8వ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమ విద్యను అందిస్తుండగా.. ఈ ఏడాది 9వ తరగతిలోనూ ప్రవేశపెట్టాం. ఫలితంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాలూ పెరిగాయి ఏకంగా లక్షా 58వేలా 388మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

నవతెలంగాణ : ఇతర సంక్షేమాలు, ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది?

జడ్‌పీ చైర్‌పర్సన్ : పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో జిల్లా అంతటా పచ్చదనం తొనికిసలాడుతోంది. కేంద్రం ఇచ్చే అవార్డుల్లో 90శాతం రాష్ట్రానికే రావడం ఇందుకు అద్దం పడుతోంది. మరోవైపు భూ సంస్కరణల్లో భాగంగా తీసుకొచ్చిన ధరణితో ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తోంది. నాటి ఆఫీసుల చుట్టూ తిరిగే బాధను తప్పించి రిజిస్ట్రేషన్, ఇతర పనులను నేరుగా ఆన్‌లైన్‌లోనే తహశీల్దార్ కార్యాలయంలోనే ప్రభుత్వం చేయిస్తోంది. 24గంటల విద్యుత్ సరఫరాతో అటు రైతాంగం, ఇటు పారిశ్రామిక రంగం నిరంతరం తమ పనులకు విఘాతం లేకుండా సాగిస్తున్నారు. ప్రయివేటుకు ధీటుగా జిల్లా ఆస్పత్రి సహా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలందిస్తున్నాం. రూ.లక్షల్లో ఖర్చయ్యే వైద్య సేవలు, రూ.వేలల్లో ఖర్చయ్యే రోగ నిర్ధారణ పరీక్షలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో వచ్చాయి. సగటు సామన్యుడికి అవసరమైన సేవలన్నీ ప్రభుత్వ పరిధిలోనే ఇప్పుడు అందుతుండటం మన కండ్ల ఎదుటే కనిపిస్తోంది. మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ లాంటి పనులను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా విజయాలు సాధించాయి. నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవనం సాగించేలా అన్ని సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి నిర్మించి ఇస్తోంది. ప్రతిపురపాలక సంఘాలు, పంచాయతీల్లోని వార్షిక బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్ కింద నిధులు ఖర్చు చేస్తూ ఇవాళ జిల్లా అంతటా పచ్చదనాన్ని పరిచిన ప్రభుత్వంగా నిలిచింది. ఒకప్పుడు కంటితుడుపు చర్యగా రూ.200 మాత్రమే అందిన పింఛన్ సాయాన్ని ఇప్పుడు ఏకంగా రూ.2016, దివ్యాంగులకురూ.3016 ప్రతినెలా ఇస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పవచ్చు. డయాలసిస్ రోగులకూ ప్రతినెల ఆర్థిక సాయమూ ఇస్తోంది. కళ్యాణలక్ష్మి, సాదీముబారక్, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతుబీమా, ఆరోగ్యమహిళలాంటి ఎన్నో సంక్షేమాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రజలకు అందుతున్నాయి.

c
m
y
k

ప్రజల ఆశీర్వాదమే.. నా బలం

- 60ఏండ్లలో జరగని అభివృద్ధిని 9ఏండ్లలో చేసిచూపాం
- సాగు, విద, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం...
- మెడికల్ కాలేజీ సహా ఎన్నో ప్రభుత్వ సంస్థలు నెలకొల్పాం
- ఫ్రూట్ హబ్‌గా జగిత్యాల మామిడి మార్కెట్ పునరుద్ధరణ
- బీడుభూములకూ నీళ్లందించిన ఘనత మా ప్రభుత్వానిదే!
- 'నవతెలంగాణ'తో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నేను ఏ పల్లెకు వెళ్లినా, పట్టణంలోని ఏ వార్డుకు వెళ్లినా ప్రజలు ప్రేమానురాగాలే చూపుతున్నారు. 60ఏండ్లలో చేయని అభివృద్ధిని 9ఏండ్లపాలనలోనే బీఆర్ఎస్ చేసి చూపిందని అభినందిస్తున్నారు. ఈసారి కారుగుర్తుకే ఓటేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఈ పదవీకాలంలో నియోజకవర్గంలో అనూహ్య అభివృద్ధి పనులు చేయగలిగాను. రూ.వేల కోట్లు జిల్లాకు తీసుకొచ్చి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చూపించగలిగాను. నేను డాక్టర్‌గా ఉన్న కాలంలోనే ప్రజలకు అందించిన సేవలను గుర్తించడంతోపాటు ఎమ్మెల్యే ఇప్పుడు నేరుగా వారికి ప్రభుత్వ సేవలందించడం పట్ల మరింత అభిమానం పెంచుకున్నారు. వారి ఆశీస్సులే నా బలం. మళ్లీ వారి ఆశీర్వాదబలంతో ప్రజలకు మరిన్ని సేవలందిస్తామని చెబుతున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ 'నవతెలంగాణ' తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే...



- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి,

నవతెలంగాణ : విద్య, వైద్య రంగాల్లో చేసిన అభివృద్ధి..?

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివద్ధికి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. మన ఊరు-మన బడి కింద పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక సంఖ్య రెట్టింపు అవుతోంది. సన్న బియ్యం, గురుకుల పాఠశాలల ఏర్పాటు, ఆంగ్ల విద్య బోధన,మహిళల కోసం యూనివర్సిటీ ఏర్పాటు తదితర కార్యక్రమాలు విద్యారంగ అభివద్ధికి ఉపయోగపడుతున్నాయి. ప్రతి గ్రామంలో లైబ్రరరీల ఏర్పాటు వల్ల పోటీ పరీక్షల విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు దూర భారం తగ్గి చదువుపై దష్టి పెట్టే అవకాశం గ్రామీణ యువతకు లభించింది.

నవతెలంగాణ : మీ హయాంలోనే జగిత్యాల మెడికల్‌కాలేజీ వచ్చింది. దీనిపై మీ స్పందన?

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ : నేను ఎమ్మెల్యేగా ఉన్న ఈ సమయంలో మెడికల్ కాలేజీ రావడం ఎంతో ఆనందంగా ఉంది. స్వయంగా వైద్యుడిని అయిన నేను జిల్లా పేదల విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య అందుతుండటం ఎంతో సంతోషంగాఉంది. ధరూర్ క్యాంపులోనే 27.08 ఎకరాల వైశాల్యంలో 119 కోట్లు రూపాయలతో నిర్మిస్తున్న వైద్య కళాశాల, దానికి అనుబంధంగా ప్రధాన దవాఖానల భవన నిర్మాణ పనులకు స్వయంగా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికే మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర సర్కారు రూ.11.5 కోట్లు మంజూరు చేయగా, కాలేజీతోపాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నర్సింగ్ కళాశాల నిర్మాణాలు, మరమ్మతులు స్పీడందుకున్నాయి. రెండెకరాల్లో వైద్య కళాశాల, అరెకరంలో విద్యార్థుల క్యాంపస్, మరో అరెకరంలో బాలుర క్యాంపస్ భవన నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. పట్టణ నడిబొడ్డున 27 ఎకరాల స్థలంతోపాటు తాత్కాలిక భవనాలు, మాతాశిశు కేంద్రాన్ని వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

నవతెలంగాణ: సాగురంగంలో వచ్చిన మార్పులు..?

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ : గత పాలకుల నిర్లక్షం వల్ల చెరువులు, కుంటలు పూడికతో నిండిపోయి, పిచ్చి చెట్లు పెరిగిపోయి తాంబాలంలా మారిపోయాయి. ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యారు. సిఎం కెసిఆర్ ముందు చూపుతో మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు, కుంటలను అభివద్ధి చేయడం వల్ల మండు వేసవిలో సైతం జలకళ సంతరించుకోవడంతో పాటు మత్తళ్లు పారుతున్నాయి. మిషన్ కాకతీయలో జగిత్యాల నియోజకవర్గంలోని 172 చెరువులను రూ. 47 కోట్లు వె చ్చించి బాగు చేసుకున్నాం. మోతె చెరువుకు గతంలో రూ.36 లక్షలు మంజూరు చేసి అభివద్ధి చింతకుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్ది సాయంకాలం పూట పట్టణ వాసులు అక్కడ సేదతీరేలా సుందరీకరించాము. గంగపుత్రుల కోసం ఉచితంగా చేప పిల్లలను అందించడంతో పాటు చేపలను పట్టుకునేందుకు, విక్రయించుకునేందుకు అవసరమైన సామాగ్రి, మోపెడ్‌లను అందించడంతో పాటు అన్ని వసతులతో కూడిన చేపల మార్కెట్లను ఏర్పాటు చేశాం. గతంలో సాగు నీటి కోసం చెరువుల తూములు, కాల్వల వద్ద రైతులు కొట్లాడుకునే వారు. అయినా నీరందక ఎకరాల కొద్దీ పంటలు ఎండిపోయేవి. సాగు నీటి కష్టాలను దూరం చేసేందుకు సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల నేడు రైతుల కొట్లాటలు లేవని, గుంట భూమి ఎండింది లేదు. ఇప్పుడు వరి పండించే జిల్లాలో జగిత్యాల టాప్‌గా నిలిచింది. జగిత్యాల మామిడికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. త్వరలోనే మామిడి మార్కెట్‌ను ఫ్రూట్ హబ్‌గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామ సమీపంలో గల మామిడి మార్కెట్‌లో నూతనంగా రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.

నవతెలంగాణ : జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏమేరకు వైద్యసేవలు మెరుగుపరిచారు.?

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ : రాష్ట్ర ఏర్పాటు తర్వాత వైద్యశాఖలో 21,800 ఉద్యోగాల భర్తీ జరిగింది. గతంలో పాత బస్టాండ్‌లో ఉన్న 100 పడకల ఆసుపత్రి ఉండగా, మూడు వందల పడకలకు పెంచాం. ప్రస్తుతం కొత్త బస్టాండ్‌లో 230 పడకలతో ఆసుపత్రి (మాతా శిశు) ఏర్పాటు చేశాం. మంత్రి హరీష్‌రావు కృషితో 14 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు ద్వారా 150 పడకలు అందుబాటులోకి వచ్చాయి. ఎన్ఎంసీ జగిత్యాల మెడికల్ కళాశాలకు మొదటి అనుమతి, రెండో విద్యాసంవత్సరానికి కూడా అనుమతి వచ్చింది. వైద్య ఆరోగ్య శాఖలో 42మంది కొత్త వైద్యులను కేటాయించాం. దీంతో జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.

నవతెలంగాణ: మైనార్టీలకు అందించిన సంక్షేమాలపై..?

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ ల కోసం అనేక సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు చేస్తోంది. మసీదులు, షాదీఖానా, శ్మశానవాటికలకు నిధులు ఇచ్చింది. రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, సౌకర్యాలు అందిస్తుందని వెల్లడించారు. జిల్లాలో 5 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీ ఉండగా 3200 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య సౌకర్యాలను పొందుతున్నారు. రాష్ట్రంలో ఒక్కోమైనార్టీ విద్యార్థిపై రూ. లక్షకు పైగా నిధులు ఖర్చు చేస్తుంది కేవలం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే. అందులోనూ మైనార్టీలకూ కలిపి విదేశ విద్య కోసం రూ. 20 లక్షల స్కాలర్ షిప్ అందిస్తున్నాం. గతంలో మైనార్టీలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ చేతల ప్రభుత్వమని నిరూపించుకున్నాం.

నవతెలంగాణ: రైతుప్రభుత్వంగా మీరు ఎలా చెప్పుకుంటున్నారు?

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ : ప్రభుత్వం చేసిన అసాధారణ కృషితో నాడు కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సుజల, సుఫల, సస్యశ్యామల తెలంగాణగా అవతరించింది. అపూర్వమైన, అద్భుతమైన ఈ పరివర్తనకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారే కర్త, కర్మ, క్రియగా నిలిచారు. అందుకే రాష్ట్రంలోని కర్షక సోదరులు వారిని రైతు బాంధవుడిగా భావిస్తున్నారు. నిండు హదయంతో ఆశీర్వదిస్తున్నారు.

నవతెలంగాణ: మిమ్మల్ని విమర్శించే విపక్షాలకు చెప్పే సమాధానం..?

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్: వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ కావాలా? నిరంతర ఉచిత విద్యుత్‌తోపాటు సాగు నీరు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? అన్నది ప్రజలు తేల్చుతారు. గతంలో కరెంటు కోసం కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఇబ్బందులు ప్రజలకు గుర్తే ఉంది. అటువంటి మోసకారి కాంగ్రెస్‌కు చాన్స్ ఇవ్వకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. ఉచిత కరెంటుతోపాటు చెక్‌డ్యాం నీళ్లు, కాలువ నీళ్లు పుణ్యమా అని జగిత్యాల జిల్లా అంతా సస్యశ్యామలం అయింది. పంటలూ పెరిగాయి. ప్రజా భాగస్వామ్యంతో జగిత్యాల నియోజకవర్గాన్నిఅన్ని రంగాలలో ముందంజలో నిలిపాం. 2014 ఎన్నికల్లో ఇదే నా చివరి ఎన్నిక అంటూ జీవన్‌రెడ్డి ప్రజల ముందు ప్రకటించి గెలిచారని, కానీ ఆయన మాట మార్చి తిరిగి 2018 ఎన్నికల్లో పోటీ చేశారు. అప్పుడు





దశాబ్దాలుగా తెలుగు పాఠకులతో అనుబంధం పెంచుకున్న ప్రజాశక్తి, దాని ప్రతిరూపంగా వచ్చిన నవతెలంగాణ దినపత్రిక 8వ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టిన జనం పత్రిక పాఠకులను మరింతగా ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాను. శ్రామిక జన వారధిగా పేరొందిన 'నవతెలంగాణ' మున్ముందు రోజుల్లో ప్రతిగడపకూచేరాలని కోరుకుంటున్నాను.

-ఎగ్గడి భాస్కర్, జగిత్యాల ఎస్పీ



ప్రస్తుత పత్రికారంగ పోటీని తనదైన నిబద్ధతతో ఎదుర్కొంటూ నిలదొక్కుంటున్న 'నవతెలంగాణ' దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయ బృందానికి అభినందనలు. కలకలాం విశ్లేషణాత్మక, విశ్వసనీయ వార్త కథనాలతో తెలంగాణ ప్రజానీకాన్ని మరింత చైతన్యపరుస్తూ ముందుకు సాగాలని కోరుకుంటూ 'నవతెలంగాణ' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- యాస్మిన్‌భాష, జిల్లా కలెక్టర్ జగిత్యాల



'నవతెలంగాణ' దిన పత్రిక రానున్నకాలంలో అజేయంగా పురోగమించాలి. పత్రిక నిబద్ధత, నిజాయితీ, నిష్టను ఎప్పటికప్పుడూ చాటుకుంటూ ప్రజావారధిగా నిలిచిన నవతెలంగాణ పత్రిక ఎనిమిదో వసంతంలోకి అడుగు పెడుతన్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

- జగధీశ్వర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ మెట్‌పల్లి



ప్రజలకు ఉపయోగపడేరీతిలో శీర్షికలను అందిస్తూ ప్రజాక్షేమానికి ప్రత్యేక కథనాలు అందిస్తూ 'నవతెలంగాణ' ఏయేటికాయేడు జనరంజక పత్రికగా ఎదిగింది. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికీ మార్గదర్శకంగా నిలుస్తున్న జనం పత్రికకు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

- రేగొండ రాజేశ్,డాక్టర్



పత్రికలు సమాజానికి మార్గదర్శి వంటివి. రాగ, ద్వేషరహితంగా, జనహితాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని సామాజిక ప్రయోజనం కోసం పాటుపడే పత్రికలకు ప్రజాదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. ఆ కోవకు చెందిన పత్రికల్లో నవతెలంగాణ ముందుంటుంది. జనహితమే అభిమతంగా సాగుతున్న నవతెలంగాణ ఎనిమిదో వసం తంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను.

- నీరటి రాజేశ్, తహసీల్దార్



ప్రజాశక్తి ప్రజాతంత్ర, ప్రగతిశీల, వామపక్ష సైద్ధాంతిక భావజాలానికి టధారంగానేగాక, శ్రామిక జన బహుళ్యానికి ప్రతినిధిగా తనవంతు పాత్ర పోషిస్తూ ఎనిమిదో వసంతంలోకి అడుగు పెడుతున్న 'నవతెలంగాణ' దినపత్రికకు ఇవే మా శుభాశిస్సులు.

- అన్న లావణ్య అనిల్, మున్సిల్ చైర్‌పర్సన్

కష్టజీవుల పక్షంగా నికరంగా 'నవతెలంగాణ' నిలబడుతోంది.



సృజనాత్మ కతతో ఎప్పటికప్పుడు నూతన శీర్షికలతో జనబహు ళ్యంలోకి వస్తూ ప్రజల పక్షాన రాజీలేని వార్తలు అందిస్తోంది. సబ్బండ వర్గాల సమస్యలను ఎత్తిచూపుతూ అధికారులకు ఒక మార్గనిర్దేశనంలాగా పని చేస్తోంది. ఇది మరింత ముందుకు సాగాలని, ప్రజల పక్షాన ఇలాగే వార్తలు ప్రచురించాలని మనసారా కోరుకుంటున్నాను.

నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మల్యాల



ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా ప్రజలకు, ప్రభు త్వానికి వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. ముఖ్యంగా కష్టజీవుల పక్షాన నిలబడే ఏకైక పత్రికగా పేరుగాంచింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ ప్రజల వాయిస్‌ను అందిస్తూ ఏడో వసంతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' మరింత దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

మెట్టపల్లి సుదర్శన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మల్యాల

నవతెలంగాణ ప్రజల పక్షాన నిలుస్తోంది



'ప్రజాశక్తి' వారసత్వంగా స్వరాష్ట్రంలో నవతెలంగాణ పేరుతో వచ్చిన పత్రిక ప్రజల పక్షాన నిలుస్తోంది. నిరంతరం జనంక్షేమమే ధ్యేయంగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలను అందుకుంటోంది. దినదినాభివృద్ధి చెందుతూ ప్రతి గడపకు 'నవతెలంగాణ' చేరాలని ఆకాంక్షిస్తూ ఆ పత్రిక యాజమన్యానికి, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- దరిశెట్టి రాజేశ్, మదాపూర్ సర్పంచ్



సామ్రాజ్యవాదం, మతోన్మాదం పెద్దఎత్తున ప్రజాస్వామ్య శక్తులపై దాడిని ఉధృతం చేస్తున్న ఈ దశలో 'నవతెలంగాణ' మరింత పట్టుదలతో విప్లవదీక్షతో, ఒక ఆర్గనైజర్‌గా, ప్రచారకుడిగా, సిద్ధాంతకర్తగా, ఉద్యమకారుడిగా తన కృషిని మరింత కొనసాగిస్తుందని ఆశిస్తూ 'నవతెలంగాణ' దినపత్రిక ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాశిస్సులు.

రామోహన్‌రావు, జడ్పీటీసీ మల్యాల

ప్రజాసామ్య రక్షణకు కరదీపికగా 'నవతెలంగాణ' నిలవాలి.



ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం చూపే వెలుగు రేఖగా మరింత ప్రకాశించాలి. రాజకీయాలకు అతీతంగా మున్ముందుకు నడవాలని కోరుకుంటూ ఎనిమిదో వసంవతంలోకి అడుగుపెడుతున్న 'నవతెలంగాణ' పత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు.

-ఎస్ఐ, అశోక్, మల్యాల

ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...



తమకున్న బలమైన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారు అక్షరాన్ని ప్రధాన వాహకంగా చేసుకున్నారు. పాలకుల నిషేధాజ్ఞల మధ్య కూడా ముద్రణ ఆగకుండా ప్రజాధరణ పొందిన 'ప్రజాశక్తి' వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న 'నవతెలంగాణ' అదే ఒరవడితో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతూ ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేక అభినందనలు...

ఎంపీపీ విమల సుదర్శన్, మల్యాల

నవతెలంగాణకు ప్రత్యేక అబినందనలు.



సామాజిక కోణంలో అణగారిన వర్గాల పక్షాన వార్తాకథ నాలురాస్తున్న నవతెలంగాణకు ప్రత్యేక అబినందనలు. ప్రజా కోణంలో మరిన్ని వార్తలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షిస్తూ ఏడు వసంతాలుపూర్తి చేసుకున్న 'నవతెలంగాణ'కు ప్రత్యేక శుభా

-ప్రవీణ్, టౌన్‌ప్లానింగ్ అధికారి కోరుట్ల



ప్రజల సమస్యలపై నిత్యం రాజీలేని వార్తాకథనాలు అందిస్తున్న 'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు

సుజాత, తహసీల్దార్ మల్యాల



నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా తన వృత్తిని బాధ్యతయుతంగా నిర్వహిస్తున్న 'నవతెలంగాణ' మరింతగా ప్రజల్లోకి వెళ్లి, దినదినాభివృద్ధి చెందానికోరుకుంటూ ప్రత్యేక శుభాకాంక్షలు

ఏవో చంద్రదీపక్, మల్యాల

నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.



పాలకుల తప్పిదాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తోంది నవతెలంగాణ. పాఠశాల విద్యనుంచి ఉన్నత విద్య వరకు వస్తున్న పెనుమార్పులు, పేద విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ పాలకులకు మార్గదర్శిగా నిలుస్తున్న నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

వసవి ఎంపీవో, మల్యాల

'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.



ప్రజాదృష్టితో సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నవతెలంగాణ నిలుస్తోంది. విలువలతో కూడిన నిజాయితీని ప్రదర్శిస్తూనే మీడియా రంగానికి స్ఫూర్తిగా నిలుస్తున్న 'నవతెలంగాణ'కు ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-శ్రీనివాస్, మండల విద్యాధికారి, మల్యాల



అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు తన వార్తాకథనాల ద్వారా వెలుగులోకి తెస్తూ అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట వేస్తున్న నవతెలంగాణ.. ప్రజల మనసును మరింత చూరగొనాలని ఆకాంక్షిస్తూ పత్రిక యాజమా న్యానికి, సిబ్బందికి ఏడో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-దాసరి రాజశేఖర్‌సునీత, 11వ వార్డు కౌన్సిలర్, కోరుట్ల



వ్యవసాయం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి, జరుగుతున్న లోపాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ ఎనిమిదో వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదోవ వసంతంలోకి అడుగు పెడుతున్న పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

-మధుసూధన్‌రావు, పీఏసీసీ చైర్మెన్


ప్రజల కోసం పని చేస్తోంది..



విలువలతో కూడిన సిద్ధాంతంతో నిరంతరం ప్రజావాణి వినిపిస్తూ ప్రజాశక్తి వారసత్వాన్ని పునికిపుచ్చు కున్న 'నవతెలంగాణ' ఎనమిది వసంతాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామం. ఎనిమిదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు

కోటేశ్వర్, మల్యాల సీఐ

సమస్యలపై అధికారులకు సమాచారం అందిస్తుంది.



ప్రజలు పడుతున్న ఇబ్బందులపై నవతెలంగాణ దిన పత్రిక కథనాలు రాస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ముందుంటుంది. మరింత ముందుకు సాగాలి. ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటూ నవతెలంగాణ దిన పత్రిక సిబ్బందికి ప్రత్యేక అభినందనలు..

-వెంకటేశ్, ఎంపీడీవో మల్యాల

కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీ తంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి.

కాటిపేల్లి సరోజన, ఎంపీపీ మల్లాపూర్

నవతెలంగాణ ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు



అనుక్షణం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతూ, పేద ప్రజల సమస్యలను ప్రభుత్వానికి సమగ్రంగా తెలి యజేస్తూ నిజాయితీగా పనిచేస్తున్న నవతెల ంగాణకు అభినందనలు. నిజాలను నిర్భయంగా రాస్తూ, నిజాయితీకి మారు పేరుగా ఉన్నటువంటి నవతెలంగాణ దిన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు.

- సంధిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ మల్లాపూర్

c m y k

ప్రజల కోసం పని చేస్తోంది



నవతెలంగాణ దిన పత్రిక నిరంతరం ప్రజల కోసం పని చేస్తోంది. నిష్పాక్షికంగా వార్తలు రాస్తూ ప్రజా సమస్యలను వెలికి తీస్తోంది. సమాజానికి చేడు జరిగే వాటిపై కథనాలు రాస్తు అధికా రులకు సమాచారం అందిస్తుంది. ఎనిమిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేక అభినందనలు..

గోలి శ్రీనివాస్,
జగిత్యాల మున్సిపల్ చైర్మెన్

ప్రజల పక్షం... ప్రజల కోసం...



నిష్పాక్షిక వార్తలకు నిలువు టద్దం ప్రజల కోసం, ప్రజల పక్షం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి చేస్తుండటం అభినందనీయం. విశ్లేష నాత్మక కథనాలు, వాస్తవాలకు దగ్గరగా ఉంటున్నాయి. నవ చిత్రం, ఆటలు , జిల్లా శీర్షికలు, స్టోరీలు ప్రజా ప్రతినిధులకు అధికారులను, మేథావులను ఆలోచింప జేసేవిగా ఉంటున్నాయి. కార్మికులు, కర్షకులు అన్ని వార్గల వారికి నవతెలంగాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ప్రతిక ఉన్నతికి కృషి చేస్తున్న యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, 8 వార్షికోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు

- నరేష్,నలంద డిగ్రీ కళాశాల
కరస్పాండెంట్

నిజాలను నిర్భయంగా రాసే నవతెలంగాణ



నిజాలను నిర్భయంగా రాగ, ద్వేషాలకు అతీతంగా ప్రజల ప్రక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ, రాష్ట్ర స్థాయి ప్రధాన పేజీలలో ఎడిటోరల్స్, వ్యాసాలు శాస్త్రీంగా, వార్తల్లో స్పష్టత ఉంటుంది. ప్రజలను ఆలోచిం పజేసే విధంగా వార్తలు, కథనాలు ఉంటాయి. ప్రజల పక్షణ, కార్మికులకు అండగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ. 8వ వార్షికోత్సవానికి ప్రత్యేక శుభాకాంక్షలు.

- రణవేని సుజాత సత్యనారాయ, మెట్‌పల్లి
మున్సిపల్ చైర్‌పర్సన్

శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో వార్త విశ్లేషణ



శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో వార్త కథనాలు ఉన్నాయి. అట్టడుగు వార్గలకు జరిగే అన్యాయంపై ప్రశ్నిస్తూ వార్తలు రాయడంలో నవ తెలంగాణ ముందుంటుంది. సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి మార్గనిర్దేశనం చేసేలా వార్తలు, కథనాలు రాస్తుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా సంపాదకీయాలు, వార్త విశ్లేషణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమ కాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళుందిన. నవతెలంగాణ మరిన్ని వార్షికో త్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు .

-తోట నారాయణ,
ఎంపీపీ కోరుట్ల

నవతెలంగాణ శైలి ఎంతో ప్రత్యేకమైంది



పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను నవ తెలంగాణ దిన పత్రిక సంతరించు కుంది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరి ష్కారం చూపే పని చేస్తోంది. రైతులకు అవ గాహన కోసం కథనాలు రాస్తూ సూచనలు చేస్తుంది. 8వ వార్షికోత్సవం జరుపు కుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి అభినం దనలు.

-వినీల, ఏవో జగిత్యాల అర్బన్

నిజాయితీగా వార్తలు రాస్తూ...



నవతెలంగాణ పత్రికలో నిష్పాక్షికంగా వార్తలు వస్తున్నాయి. ఎలాంటి బ్లాక్ మెయిలింగ్ లేకుండా ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తుంది. సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజా ప్రతినిధులకు వారి విధులను గుర్తు చేయడంలో నవతెలంగాణ ముందుంటుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా సంపాదకీ యాలు, వార్త విశ్లేషణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమకాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది.

-దావ వసంత సురేష్,
జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్

ప్రజలకు.. ప్రభుత్వానికి వారధి..



నవతెలంగాణ దిన పత్రిక 8వ వార్షికోత్సవం శుభాకాంక్షలు. ప్రజల సమస్యలు పరిష్కారంగా పని చేస్తూ ప్రజల గొంతుకగా నవతెలంగాణ కథనాలు ఉంటాయి. కథనాల్లో అధికారులను అభిప్రాయాలు తీసుకుని ప్రజలకు సమాచారం చేరవేయ డంలో ప్రతిక ముందుంటుంది. ప్రజలకు అవసరమయ్యే వార్తలు రాస్తూ వారికి సమాచారం తెలియజేస్తుంది. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.

సాయిబాబా,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి

నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పత్రిక 'నవతెలంగాణ'

ఏ వార్తా కథనమైన, వారైన నిజాన్ని నిర్భయంగా రాస్తున్న పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక, నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ సందర్భంగా పత్రికకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు. ప్రతి వార్తా కథనం, జరుగుతున్న సంఘ టనలు, సమావేశాలు, సభలు, సమీక్షలను నిష్పక్షపాతంగా రాస్తూ పాఠకులకు అందిస్తుందని కొనియాడారు. మానవీయ కథనాలు, ప్రజా సమస్యలపై కలం ఎక్కుపెట్టి పాఠకులకు అందిస్తూ ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తున్నారని, ఇటువంటి కథనాల వల్లే పత్రికకు ప్రజాధరణ లభిస్తుంది.



జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు

సమగ్ర కథనాలు అందిస్తుంది...



తెలంగాణ ఏర్పడిన తర్వాత పత్రికా రంగంలో ప్రజల మనోభావాలను ఆకాంక్షలను చెప్పుకోవడానికి నవతెలంగాణ పత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. పత్రికలు ,ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. ఏడేళ్లగా ఆ కర్తవ్యాన్ని నవతెలంగాణ దిన పత్రిక నిర్వహిస్తుంది. అనేక సమస్యలను పరిష్కార మార్గలను ప్రచురింప చేసి ప్రజల మన్ననలు పోందుతున్న పత్రిక యాజమాన్యానికి వారి సిబ్బందికి నా శుభాకాంక్షలు.

-నవీన్‌కుమార్,
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

నిరంతరం ప్రజల పక్షాన నవతెలంగాణ



నిరంతరం ప్రజల పక్షాన నిలబడి.. వారి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుంది. నిష్పక్ష పాతంగా అనుదినం జనస్వరం ప్రజల పక్షంగా పని చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ఎండగడుతూ. వాస్తవాలను ప్రజలకు తెలిపి ప్రజా చైతన్యానికి ఎంతో దోహదపడుతోంది. 8వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సామాన్యుడి గొంతుక,ప్రజల పత్రిక నవ తెలంగాణకు హార్థిక శుభాకాంక్షలు, అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ, సమస్య ఎక్కడ ఉంటే అక్కడ వాలి,పేదల పక్షపాతిగా,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సమస్యను పరిష్కరించే దిశగా కషి చేస్తున్న నవ తెలంగాణ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

-అల్లూరి మహేందర్‌రెడ్డి,
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్‌పల్లి

పాఠకుల మనస్సుల్లో చెరగని ముద్ర



ప్రజా సమస్యల పరిష్కారం లో నవతెలంగాణ దిన పత్రిక పాఠకుల మనస్సుల్లో చెరగని ముద్ర వేసింది. ఇప్పటికే ఆ పాత్ర పోషిస్తున్న పత్రికా యాజ మాన్యానికి, సిబ్బందికి నా అభినం దనలు, శుభాభి వందనాలు. పత్రికా రంగంలో ఒక ప్రత్యేక తను నవతెలంగాణ దిన పత్రిక సంతరించుకుంది. ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే దిశగా ముందుకు సాగుతోంది. ఎనిమిదో వసంతంలోకి ఆడుగి డుతున్న నవతెలంగాణ యజమాన్యానికి ప్రతికా సిబ్బంది, జర్నలిస్టులకు ఇతర సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు సంచలన కథనాలు ప్రచురిస్తూ నిబద్ధత కలిగిన జర్నలిజానికి పెట్టింది పేరుగా ముందకు సాగుతున్న నవతెలంగాణకు రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది.

-కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే,
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతుంది



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో నవతెలంగాణకు సాటి లేదు. ప్రజల పక్షాన నిరంతరం వార్తలు రాస్తుంది. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నించడంలోనూ ఈ పత్రిక ముందజలో ఉంటుంది. నిఖార్సైన జర్నలిజానికి ప్రతీకగా నిలుస్తుంది. ఏ అంశానైనా ప్రజా కోణంలో విశ్లేషిస్తుంది. రాజకీయ ఆర్థిక సమ కాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా స్పష్టంగా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళ్తుందిననిజాలను నిక్కచ్చిగా చెబుతూ.. ధైర్యంగా వార్తలు రాస్తుంది. .

-నర్సరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

ప్రజా ఆదరణ పొందుతున్న పత్రిక..



నవతెలంగాణ దిన పత్రిక ప్రజా ఆదరణ పొందుతుంది. ఏ పత్రికా రాయని కథ నాలు రాస్తూ ప్రజలకు దగ్గరవుతుంది. సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కథనాలు రాస్తుంది. ప్రత్యేక శైలిలో వార్తలు ఉన్నాయి. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ దిన పత్రిక యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

-రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి డీఎస్పీ

వారధిలా పని చేస్తుంది



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నవతెలంగాణ దినపత్రిక పని చేస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా పని చేసి, సమాజహితానికి, సామాన్యుడి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్న చేస్తున్న నవతెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

-పవన్, మున్సిపల్ వైస్ చైర్మెన్

నవతెలంగాణ తన వంతు కృషి



నవతెలంగాణ దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజలకు చేయూత నందిస్తుండగా వారికి మరో చేయూతగా నిలిచి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తోంది. కార్మికులు, శ్రామికుల సమస్యలపై, వారి ఆకాంక్షలు, డిమాండ్లను ప్రభుత్వానికి తమ కథనాల ద్వారా విన్నవిస్తుంది. ప్రజలకు అండగా, భరోసాగా తమ వంతు కార్యాచరణ అందిస్తుంది.

- నడిమెట్ల సత్యనారాయణ,
తహసీల్దార్‌మెట్‌పల్లి

ప్రజల పక్షాన కథనాలు..



నవతెలంగాణ దిన పత్రిక తన వంతు కృషిగా ప్రజల పక్షాన కథనాలు రాస్తుంది. నిజాలు నిర్భయంగా రాస్తూ అధికారులకు సహకారం అందిస్తుంది. అధికారులు అందిస్తున్న సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం. రానున్న రోజుల్లో ప్రత్యేక కథనాలు, వార్తలు రాస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరుకుంటున్నాం. 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రికా విలేకర్లకు, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు..

-ప్రవీన్‌కుమార్, సీఐ కోరుట్ల

ప్రజల పక్షాన నవతెలంగాణ దిన పత్రిక



వ్యాపారాత్మక విలువలే ప్రధానమైన సమా కాలీన పరిస్థితుల్లో నవతెలంగాణ ప్రత్యేక ఒరవడితో ముందు కెళ్తోంది.ద్వేషాలకు అతీతంగా ప్రజల ప్రక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలం గాణ, ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కరించడంలో నవతెలంగాణది ప్రత్యేక స్థానం..

-కిరణ్‌కుమార్, ఎస్ఐ కోరుట్ల

పత్రికా రంగం ఆత్మ గౌరవంతో ముందుకు సాగాలి



పత్రిక రంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఆత్మగౌరవంతో ముందుకు సాగాలి. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై కథనాలు రాస్తూ ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించాలి. వ్యాపారమే ధ్యేయంగా కాకుండా నవతెలంగాణ ప్రజల కోసం పని చేస్తుంది. అన్ని వర్గాలకు స్థానం కల్పించే విధంగా వార్త కథనాలు ఉన్నాయి. రైతులు, కార్మికుల ఏజెండాగా పత్రిక పని చేస్తోంది. 8వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.

- చీటి వెంకట్రావ్, జిల్లా రైతువేదిక అధ్యక్షుడు

నవతెలంగాణ 1
కరీంనగర్
బుధవారం 02 ఆగస్టు 2023



'కళ్ల కలక'లం

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలవర పెడుతున్న కళ్లకలక లక్షణాలు
- పాఠశాలలు, సంక్షేమహాస్టళ్లు, గురుకులాల్లోనే తీవ్రత ఎక్కువ..
- ఇప్పటికే కండ్లకలక లక్షణాలున్న పిల్లలకు ప్రత్యేక వైద్యం
- ప్రయివేటు కంటి ఆస్పత్రుల్లోపెరుగుతున్న ఓపీ రోగులు
- 1-19ఏండ్ల మధ్య వయస్సువారిలోనే ఎక్కువ ప్రభావం
- ఇటీవలి భారీ వర్షాలతోనే ప్రబలుతున్న వ్యాధి లక్షణాలు
- ఆగస్టు 1 నుంచే ప్రారంభమైన డ్రై డే కార్యక్రమాలు

కళ్లుఎర్రబారటం, దురద, నొప్పి, వాపు వంటి లక్షణాలతో కూడిన కండ్ల కలక ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా కనిపిస్తోంది. ఇటీవలి భారీ వర్షాల కారణంగా పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్యం లోపించడం, తాగునీరు, ఇతర పరిసరాలు కలుషితం కావడంతో ఈ వ్యాధికి సంబంధించిన బాక్టీరియా విజృంభిస్తోంది. సాధారణంగా ఇది ఒకరి నుంచి మరొకరికి ఎక్కువగా అంటువ్యాధిలా ప్రభావం చూపే కండ్ల కలక పాఠశాలలు, సంక్షేమ, గురుకుల హాస్టళ్లలోనే తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. మరోవైపు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచే డ్రై డే కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ప్రతి వారమూ మూడు రోజులు పారిశుధ్యంపైనే ఆయా శాఖల అధికారులు విధులు నిర్వహించనునున్నారు. ముఖ్యంగా ఈ కండ్లకలక లక్షణాలు కనిపిస్తే వైద్యున్ని సంప్రదించి చికిత్స తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ బాక్టీరియా నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

హాస్టల్ విద్యార్థుల్లోనే ఎక్కువ లక్షణాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్టళ్లలో ఈ కండ్ల కలక లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా గురుకులాలు, మోడల్‌స్కూళ్లు, కస్తూరిబాలు, జ్యోతిరావుపూలే, ఇతర సోషల్‌వెల్ఫేర్ హాస్టళ్ల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతోనే ఈ బాక్టీరియా ఎక్కువగా విజృంభిస్తోంది. ఇప్పటికే కొత్తపల్లి పీహెచ్‌సీలో 4 కేసులు గుర్తించారు. తిమ్మాపూర్, మానకొండూర్ హాస్టళ్లలో కూడా వారం క్రితం పలువురు విద్యార్థుల్లో ఈ లక్షణాలు కనిపించాయి. ప్రస్తుతం వారికి తగ్గిపోయింది. రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, సిరిసిల్ల, వేములవాడ, చందుర్తి, బోయినపల్లి, గంభీరావుపేట, తంగళ్లపల్లి మండలాలు, కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్, హుజూరాబాద్, చొప్పదండి, పెద్దపల్లి జిల్లాలోని మంథని, జగిత్యా పలువురు విద్యార్థులు కళ్లకలకతో ఇబ్బందులు పడుతున్నారు. గురుకులాల్లో కళ్లకలక వచ్చిన వారికి ప్రత్యేకంగా చికిత్సలు అందిస్తున్నారు. ఇతర పిల్లలను కలవకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కండ్ల కలక లక్షణాలు 19ఏండ్లలోపు వయసు వారిలోనే ఎక్కువా కనిపిస్తున్నాయి. నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కోసం ఇటీవల ఉమ్మడి జిల్లాలో సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ తీసిన లెక్కల ప్రకారం 10లక్షల మంది వరకు 19ఏండ్లలోపు వయసు ఉన్నవారు ఉన్నారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో 2,19,500, కరీంనగర్ జిల్లాలో 3,45,794, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1,43,431, జగిత్యాల జిల్లాలో 3,20,023 మంది ఉన్నారు.



ఆగస్టు 1 నుంచే ప్రారంభమైన డ్రై డే కార్యక్రమాలు

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలుతుండగా.. తాజాగా కళ్లకలక.. కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అన్ని జిల్లాలకు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా మంగళవారం నుంచే కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి మంగళ, శుక్ర, ఆదివారాల్లో మెప్మా రిసోర్స్‌పర్సన్, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యం, కీటక జనిత వైద్యుల వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆయా జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఇండ్లలో నిల్వ నీటిని పారబోయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీల్లో, ఉపయోగం లేని బావుల్లో నీరు నిల్వ ఉంటే ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు.

ఎలా వస్తుంది.? : బ్యాక్టీరియా, కెమికల్స్, వైరస్ ద్వారా వస్తుంది. ఒకరిద్వారా ఒకరికి విస్తరిస్తుంది.

లక్షణాలు : • కన్ను ఎర్రగా మారుతుంది. • కంటి నుంచి నీరు కారుతుంది. • కంటి రెప్పలు వాపు, ఉబ్బుతాయి. • నిద్రించినప్పుడు కంటి రెప్పలు అంటుకుంటాయి. • కంటి నుంచి పూసి రావడం • కంటి నొప్పి దురద, మంట వస్తుంది

చికిత్స : యాంటీబయోటిక్ 'ఐ' డ్రాప్స్, లుబ్రికాటింగ్ 'ఐ' డ్రాప్స్ వేసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : - మన సరిసరాల్లో (ఆఫీసులు, స్కూళ్లు, కళాశాలలు, ఆస్పత్రులు, ఇంటిలో) ఎవరికైనా కండ్ల కలక ఉండే వారికి దూరంగాఉ ండాలి. వాళ్ల వాడిన వస్తువులు (టవల్స్, సబ్బులు ఇతర వస్తువులు) తాకవడం, వాడటం వేయొద్దు. తప్పని పరిస్థితుల్లో తాకితే తరుచూ చేతులను నీటితో శుభ్రం చేసుకోవాలి. కళ్ల కలక వస్తే తప్పని సరిగా కళ్లద్దాలు ఉపయోగించాలి.

జాగత్రలు తప్పనిసరి...

- డాక్టర్ లలితాదేవి, కరీంనగర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి



కండ్ల కలక చాలా సాధారణ కంటి జబ్బు అయినా మొదట్లోనే దీనిని నివారించు కోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయినా జాగ్రత్తలు పాటించాలి. కండ్లను చల్లటి మంచి నీటితో శుభ్రం చేస్తే అరికట్టొచ్చు. సొంత వైద్యం చేయకుండా పరిస్థితి తీవ్రతను బట్టి కంటి వైద్యులను సంప్రదించాలి. వారం క్రితం చాలా మంది విద్యార్థినులకు కండ్ల కలక వచ్చింది. కంటి వైద్యుల సలహా మేరకు 'ఐ' డ్రాప్స్ వేశాం. ప్రస్తుతం జిల్లాలో ఈ లక్షణాల తీవ్రత తక్కువగా ఉంది.

వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి



వైద్య కళాశాల భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ- కొత్తపల్లి/కరీంనగర్

కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మెడికల్ కళాశాలలోని ప్రతి గదిని స్వయంగా పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా గాలి, వెలుతురు స్పష్టంగా ఉండేలా చూడాలని, తరగతుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాన్నారు. కళాశాలలో సివిల్ పనులు పూర్తవగా, మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని, పరిపాలన విభాగం, అదనపు పనులను ప్రారంభించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు భోజనం, అల్పాహారం కోసం మెప్మావారితో క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రాంగణంలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని, కళాశాల ప్రవేశం వద్ద పెద్ద సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను కొత్తపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రుద్ర రాజు, కమిషనర్, ఇతర అధికారులు శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని ఓపీ, జనరల్ వార్డు, ప్రసూతి విభాగం, రేడియాలజీ, డయోగ్నోస్టిక్ తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డులో చికిత్స తీసుకుంటున్న వారితో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యం, అల్పాహారం, భోజనం గురించి పేషెంట్లు, వారి సహాయకుల ద్వారా వాకబు చేశారు. తెలంగాణ డయోగ్నోస్టిక్ కేంద్రానికి వెళ్లి జిల్లాలోని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీ, సీహెచ్‌సీతో పాటు వెల్ నెస్ సెంటర్ల ద్వారా నమూనాలును స్వీకరించే విధానాన్ని, వాటి రిపోర్టులను పేషెంట్లకు, డాక్టర్లకు తెలియజేసే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు పనులకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని సారించాలని, ఐసీడీఎస్, సూపర్‌వైజర్ల ద్వారా సామ్ మామ్ పిల్లల వివరాలను సేకరించి మెరుగైన వైద్య అందించడంతో పాటు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ కిషన్ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఎంఓ జ్యోతి, అడిషనల్ ఆర్ఎంఓ నవీన, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : ఎల్ఐసీ యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో ఎల్ఐసీ ఉద్యోగుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, క్లాస్ వన్ అధికారుల సంఘం జాయింట్ ఫ్రంట్ నిర్వహించిన ధర్నాలో నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజనల్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. ఆర్బీఐ, ఇతర బ్యాంకుల్లో ఇప్పటికే అమలు చేసిన 30శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇప్పటి వరకు ఎల్ఐసీ, జీఐసీలలో అమలు చేయకపోవడం దారుణం అన్నారు. అధికారుల సంఘం నాయకులు చలం మాట్లాడుతూ.. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి అందరికీ పాత పెన్షన్‌ని అమలు పరచాలని కోరుతూనే ఈలోగా మేనేజ్‌మెంట్ వాటాన్ని 10 నుంచి 14 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణ ద్వారా పాలసీ పోర్టబిలిటీ మల్టీపుల్ ఇన్సూరెన్స్ విధానాలను తీసుకొచ్చి ఎల్ఐసీని దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దీన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీకాంతం మాట్లాడుతూ.. ఒక రిటైర్డ్ చైర్మెన్ భార్యకి ఫ్యామిలీ పెన్షన్ కేవలం 6000 మాత్రమే వస్తోందంటే ఎంత దయనీయం అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో యూనియన్ డివిజనల్ నాయకులు సూర్య కళ బసవేశ్వర్, అధికారుల సంఘం నాయకులు ఆర్.సత్యనారాయణ, రవీందర్, డివిజనల్ కార్యాలయం, బ్రాంచ్ వన్ నుంచి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ఆటో కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, చెలుమల్ల రామచంద్రం హాజరయ్యారు. కార్యక్రమాలను ఆటో కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దెల రాజేందర్, బండారి సంపత్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం నాయకులు మద్దుల రాంగోపాల్ రెడ్డి, నునావత్ నరసింహ నాయక్, చిట్టిమల్ల నాగభూషణం, పోతు చంద్రశేఖర్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మానకొండూర్ : ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని మండలకేంద్రంలో ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవి.రామకృష్ణారావు హాజరై కేకు కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, కల్వకుంట్ల రంజిత్‌రావు, బీఆర్ఎస్ శంకరపట్నం మండల అధ్యక్షుతడు గంట మహిపాల్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, నాయకులు పిట్టల మధు, పిండి సందీప్, ఆటో యూనియన్ అధ్యక్షుడు కల్వల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భాషవేణి రమేష్, కోశాధికారి బండి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక రమేష్, సభ్యులు కత్తి సత్యం, బొడ్డు సుధాకర్, నెల్లి శంకర్, నెల్లి శ్రీనివాస్, కొమ్ము రాజు, పిట్టల నరేష్ పాల్గొన్నారు.

వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి



మానకొండూర్ : కేకు కట్ చేస్తున్న జివి రామకృష్ణారావు

నవతెలంగాణ - మానకొండూర్ : ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. నియోజకవర్గంలో వర్షాలకు గ్రామాల్లో రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయని వీటిని స్థానిక ఎమ్మెల్యే రసమయి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేవలం సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేస్తూ నియోజకవర్గాన్ని చాలా అభివృద్ధి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలను పట్టించుకుని, వర్షాలకు నష్టపోయిన బాధితులకు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, డిసిసి కార్యదర్శి సంపత్‌గౌడ్, అంజిత్‌రావు, దేవయ్య, బకారపు శ్రీనివాస్, మర్రి ఓదెలు, రామిడి తిరుపతి, చలిగంటి ఓదెలు, సురేష్, సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వ విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరష్కారం కోసం చైతన్య మహా పాదయాత్ర

రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్



మహా పాదయాత్రను ప్రారంభిస్తున్న రజనీకాంత్

నవతెలంగాణ - వీణవంక

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య మహా పాదయాత్ర వీణవంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాదయాత్ర బృందానికి ఆయన మంగళవారం పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ఈ యాత్ర 7 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10 మంది బృందంతో విద్యార్థి చైతన్య మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రను ప్రతీ ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో రాక విద్యార్థుల అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తారని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడుస్తున్నా అమలు చేయలేదని మండిపడ్డారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలు అద్దె భవనాలతో అరకొర వసతులతో విద్యార్థులు మానసికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటింగ్ చార్జీలు పెంచాలని కోరారు. అద్దె భవనాల్లో సాగుతున్న గురుకులాలు, సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్, సహా కార్యదర్శులు మనోజ్, శ్రీజ, ఉపాధ్యక్షులు రోహిత్, వినయ్, వినీషా, జిల్లా కమిటీ సభ్యులు రత్నం, సురేష్, సందేశ్, సందీప్, నాయకులు శివ, వంశీ, లావణ్య, నందిని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

కమీషన్లకు కక్కుర్తి పడి నాసిరకం రోడ్లు

సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం



మాట్లాడుతున్న నగర కార్యదర్శి గుడికందుల సత్యం

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ పట్టణంలోని రోడ్ల సుందరీకరణ పేరుతో కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకంగా రోడ్లు వేస్తున్నారని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇదివరకు ఉన్న రోడ్లనే తవ్వి సుందరీకరణ పేరుతో పైపైన పూతలు పూస్తున్నారని, రోడ్లు భవనాల ఎస్ఈ సరైన పర్యవేక్షణ చేయడం లేదని అన్నారు. రోడ్లు లెవలింగ్ లేకపోవడం మూలంగా కొత్త రోడ్లపైనే నీరు నిలిచి మున్సిపల్ కార్మికుల చేత ఊడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమాన్ చౌరస్తా వద్ద నీరు నిలవడమే ఇందుకు నిదర్శనమన్నారు. టూ టౌన్ పీఎస్ నుంచి గీతా భవన్ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమైందని, ఈ మధ్యనే కొత్తగా వేసిన మంచిర్యాల చౌరస్తా నుంచి చొప్పదండి వెళ్లే రోడ్డు పాడైపోతుందని అన్నారు. డివైడర్ల పక్కన ప్యాచ్ వర్క్‌లు రిపేర్ చేసి కార్మికులకు శ్రమ తగ్గించాలని అన్నారు. కేవలం కరీంనగర్ పట్టణంలోని హైలాండ్ల చుట్టూ వాటర్ ఫాల్స్, లైటింగ్ వేసి సింగపూర్, డల్లాస్ చేశాము అని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆగ మేఘాలపై, అసంపూర్తిగా వేసిన తీగల వంతెన అప్రోచ్ రోడ్డు నెలరోజులకే కుంగిపోయి పాడైందంటే దీని వెనకాల రోడ్లు భవనాల శాఖ ఇంజనీరు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తిపడి ప్రజాధనాన్ని ఎంత దోచుకుతిన్నారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ రోడ్లు, డ్రయినేజీపై, ప్రజా సౌకర్యాలపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలోని వీధి కుక్కల బారిన పడి అనేక మంది ప్రజలు గాయాలపాలు అవుతున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే తగు చర్యలు తీర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయస్థాయి పోటీలకు సిద్ధం కావాలి

డీఆర్డీఓ శ్రీలత, డీపీఓ వీరబుచ్చయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ వీరబుచ్చయ్య

నవతెలంగాణ - గన్నేరువరం

స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయస్థాయి పోటీలకు కాసింపేట గ్రామం సిద్ధం కావాలని డీఆర్‌డిఓ శ్రీలత, డీపీఓ వీరబుచ్చయ్య అన్నారు. మండలంలోని కాసింపేట గ్రామాన్ని మంగళవారం సందర్శించి సర్పంచ్ గంప మల్లేశ్వరివెంకన్న పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలతో మాట్లాడారు. ఆగస్టు మొదటి వారంలో ఎస్-ఎస్‌జి-2023 సంబంధించిన బృందాలు కాసింపేట, వెలిచాల గ్రామపంచాయతీలను సందర్శించి పరిశీలిస్తాయని అన్నారు. ప్రధానంగా మరుగుదొడ్ల వినియోగం, పరిశుభ్రత, ఇంకుడుగుంతల పనితీరు, తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ షెడ్డు వినియోగం అంశాలపై వివరించారు. ఇందుకోసం 8బృందాలను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా పరిశీలించే ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీఓ నరసింహారెడ్డి, డీపీఎం శ్రీనివాస్, యూనిసెఫ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, రమేష్, వేణు, ఐకేపీ ఏపీఎం లావణ్య, ఏపీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ



డ్రై డే నిర్వహిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

నవతెలంగాణ - చొప్పదండి

ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. పట్టణంలో మంగళవారం చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు, దోమలు ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, వార్డు ఆఫీసర్ లక్ష్మయ్య, ఆర్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న జీపీ కార్మికుల సమ్మె



వీణవంక : సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - ఇల్లందకుంట

తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం మండలంలో 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు గాండాస్ సంపత్, రాజేందర్, మండల అధ్యక్షుడు కొత్తూరు మల్లయ్య, కార్యదర్శి గురుకుంట్ల బాబు, కొమురయ్య, శ్రీనివాస్, రమేష్, మారేపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీణవంక

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి మద్దతు ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.అశోక్, రవీంద్రావు, రవి, భద్రయ్య, మొగిలి, రమేష్, తిరుపతి, మహిపాల్‌రెడ్డి, పరశురాం, మానస, అలీమా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మంగళవారం మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మొగిలిపాలెం సర్పంచ్ మోరపల్లి సుస్మిత, పోలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఆశిక్ పాషా పాల్గొన్నారు.

చెల్పూర్ చెరువు పరిశీలించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ - హుజురాబాద్

మండలంలోని చెల్పూర్ గ్రామ చెరువు మత్తడిని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. మత్తడి తెగి భారీ నష్టం వాటిల్లిందని, రైతులందరికీ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. తెగిపోయిన మత్తడిని మొరంపోసి సరిచేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని చెప్పారు. ఆయనవెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్, బీఆర్ఎస్ నాయకుడు సురేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



రాజుగౌడ్ (ఫైల్)

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మండలంలోని సిరిసేడు గ్రామంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పొన్నం రాజుగౌడ్(38)కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. హైదరాబాద్‌లో 5సంవత్సరాలుగా ఓ ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్య పెద్ద కూతురు ఇండ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కుటుంబ పోషణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో మనస్తాపానికి గురై మంగళవారం హైదరాబాద్‌లో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి గాంధీ ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామమైన సిరిసేడు గ్రామానికి పంపించారు.

అప్పల బాధతో రైతు ఆత్మహత్య



తిరుపతి (ఫైల్)

నవతెలంగాణ - గన్నేరువరం : మండల కేంద్రానికి చెందిన రైతు కయ్యం తిరుపతి (50) అప్పుల బాధతో సోమవారం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వీరిద్దరికీ పెళ్లిళ్లు చేశాడు. తనకున్న మూడు ఎకరాల్లో సాగుచేసేవాడు. పంట దిగుబడి రాకపోవడంతో అప్పుల బాధ భరించలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య కయ్యం భాగ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చందా నరసింహారావు తెలిపారు.

నవతెలంగాణ 2
పెద్దపల్లి-జగిత్యాల
బుధవారం 2 ఆగస్టు 2023

మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలి

నవతెలంగాణ- జగిత్యాల

మహిళలు ఆర్థికంగా ఎదిగేలా సెర్ప్, మెప్మా సిబ్బంది కృషి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందరపు. లక్ష్మీనారాయణ అన్నారు. యూబీఐ మెయిన్ జగిత్యాల బ్రాంచిలో సి.బి.ఆర్.ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళ సంఘాలను ప్రతి సంవత్సరం లింకేజీ రుణాల విషయంలో బ్యాంకుల కృషి ఎనలేనిదని, వారి ప్రోత్సాహం వల్ల మహిళ సంఘాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బంది కూడా మహిళ సంఘాలు రెగ్యులర్‌గా వాయిదాలు చెల్లించేలా చూడాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి బ్యాంకులో రుణాలు పెద్ద మొత్తంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.20 లక్షల లింకేజీ ఇవ్వడం జరుగుతుందని, తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి చీఫ్ మేనేజర్ సరల్ గుప్త, ఫీల్డ్ ఆఫీసర్ సుభాష్, మధుసూదన్, ఏపీఎం వి.గంగాధర్, రజిత, సంతోష్, రాధ, రవిందర్, వీవోఏలు, ఆర్పీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి కుందరపు లక్ష్మీనారాయణ

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థులకు ఎంఈఓ గంగుల నరేష్ ఆదేశాల మేరకు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, భీమారం గ్రామ సర్పంచ్ చెక్కపల్లి అరుణ, రఘు ఉపసర్పంచ్ రాజు, ఎంపీటీసీ అర్జున్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ నాంపల్లి లక్ష్మీనరసయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

కాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-కోరుట్ల

తెలంగాణలో బీడీ కార్మికులతో పాటు బీడీ టేకేదారులకు పెన్షన్‌లు ఇవ్వాలని కాబినేట్ నిర్ణయం తీసుకోవడం పట్ల తెలంగాణ ప్రగతి శీల బీడీవర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దరఖాస్తుల స్వీకరణ ఇంటర్‌నెట్ ఆన్‌లైన్ విధానం రద్దు చేస్తూ దరఖాస్తులను గ్రామం, పట్టణంలలో బీడీ కార్యాలయాల్లో తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల బిడీ కార్మికుల సభ్యులు చింత భూమేశ్వర్, గంగాధర్, సామల్ల గంగాధర్, రహీం, కలీం, బాలయ్య, హైమద్ పాల్గొన్నారు.

బస్టాండ్ వెహికిల్ స్టాండ్ నిర్వాహకుడిపై డీఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ -మెట్ పల్లి

మెట్‌పల్లి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వెకిల్ స్టాండ్ నిర్వాహకుడు నిర్దేశిత రుసుం కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, మంగళవారం డిపో మేనేజర్‌కు వెంకట్రావుపేట్‌కు చెందిన కోమిరెడ్డి తిరుపతిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుడు మాట్లాడుతూ.. గత నెల 28 రాత్రి మెట్‌పల్లి బస్టాండ్‌లోని వెహికిల్ స్టాండ్‌లో బైక్ ఉంచి, 30వ తేదీన వచ్చి బండి తీసుకెళ్లితే అదనంగా రూ.20 వసులు చేస్తున్నారని అడిగినందుకు తనపై దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఇలా వాహనదారుల నుంచి అధికంగా వసూలు చేస్తున్న అతని టెండర్ రద్దు చేసి, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



ఫిర్యాదు చేస్తున్న తిరుపతి

నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మండలం కల్లెడ గ్రామంలో రేణుక గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా తాళ్ళ హరీష్, ఉపాధ్యక్షుడిగా బుర్ర అనిల్, క్యాషియర్‌గా తాళ్ళ శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, మధు, మహేష్, సంతోష్, వర్ధన్, రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంతర్గాంలో ఎమ్మెల్యే పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు కట్టలు, రోడ్లు తెగిపోవడంతో పంట పొలాల్లో ఇసుక మేటలు వేయటం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిలింది. ఆయా ప్రాంతాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. నష్టాన్ని త్వరగా అంచనా వేసి, తెగిపోయిన కట్టలు, రోడ్లకు త్వరితగతిన తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వెంట రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ శేకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామిరెడ్డి, నాయకులు రాజీరెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, మల్లేశం, శేకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి మణుగూరి హనుమంతు

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండల కేంద్రంలో లేబర్ కార్డు లబ్ధిదారులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికశాఖ ఆధ్వర్యంలో నిర్మాణరంగా వృత్తుల నైపుణ్య అభివృద్ధి కోసం 15 రోజులు, కుట్టు మిషన్ 90 రోజులు కార్యక్రమాన్ని నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి మునుగోరి హనుమంతు కోరారు. అంతేకాకుండా లేబర్ కార్డు లబ్ధిదారులకు నిర్వహించే మెగా హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించి రోగులకు లేబర్ కార్డుపై అవగాహన కల్పించాలని కోరారు.

ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి

నవతెలంగాణ-జగిత్యాల

పీఆర్టీయూ టీఎస్ వారోత్సవాల్లో భాగంగా ధర్మపురి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజేందర్‌రెడ్డి, దత్తాద్రి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వం ప్రారంభించారు. పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతలు, పీఆర్సి కమిషన్ వెంటనే వేసి, మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2023 సీపీఎస్ ఉపాధ్యాయులకు ఓపిఎస్ సాధించే వరకు కృషి చేస్తామని, ఈహెచ్‌ఎస్ కార్డు కూడా త్వరలో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా కృషి చేస్తామని చెప్పారు. పీఈటీ పండిట్ పోస్టులు అప్ గ్రేడేషన్, ట్రాన్స్పోర్ట్స్ ప్రమోషన్స్, 317 జీవో ద్వారా ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలిచాల సత్యరాజ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మచ్చ రాజశేఖర్, సీనియర్ నాయకులు కస్తూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ మల్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బొండకుంట జలంధర్

నవతెలంగాణ- మల్యాల

మల్యాల పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొండకుంట జలంధర్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తనమీద ఉన్న నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం చేస్తూ కార్మికులకును ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం పట్ల ఆర్టీసీ కార్మికులు హర్షం వ్యక్త చేస్తూ మంగళవారం జగిత్యాల డిపోలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో వెంకట నర్సప్ప, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజుల పాలన సాగుతోంది

- యూనియన్లు రద్దు చేసి కార్మికులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాల రాశారు..
- ఆర్టీసీ కార్మికులు ఉద్యోగంలో చేరినప్పటి నుంచి సర్వీస్ పరిగణలోకి తీసుకోవాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-జగిత్యాల

రాష్ట్రంలో నాటి రాజులను తలపించేలా పాలన సాగుతోందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లాకేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. పాల ఉత్పత్తిదారులు ప్రోత్సహించాలని, ప్రతి లీటర్‌కు రూ.4 కల్పించాలని ప్రకటన కూడా చేశారని, నాలుగున్నర ఏళ్లలో ఇంతవరకు ప్రోత్సాహకం ఇవ్వలేదన్నారు. గతంలో మండలిలో ప్రతి చర్చలో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ, ఇస్తే, కరీంనగర్ పాల డెయిరీ పేరిట ఆస్తులు మార్చుకున్నారని ఆరోపించారు. రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చొరవ చూపడం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నామని, ఉద్యోగులకు పే స్కేల్ కల్పించడం, కార్మికుల శ్రేయస్సు ముఖ్యం అన్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ ఉద్యోగంలో చేరినప్పటి నుంచి సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోవాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రధానమైనవని, పదవి విరమణ తర్వాత బెనిఫిట్స్ కల్పించాలని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానం గా పే స్కేల్ చెల్లించేలా సర్వీస్ పరిగణలోకి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగీ నందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ క ల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేం దర్, పీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా, చందా రాధా కిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,మొగిలి, కొయ్యడ మహిపాల్, జలందర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలు నివారించొద్దు

నవతెలంగాణ-జగిత్యాల

ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాని నియంత్రించి నప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఎస్పీ భాస్కర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం అన్నారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారీ పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయన్నారు. యువత వాహన వేగాని నియంత్రణతో నడపాలని, అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజాని ఎస్పీ భాస్కర్ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటస్వామి, రవీంద్రరెడ్డి , ఎన్జీవో ఓజా, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ఇన్స్పెక్టర్ రఫీ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, ఆర్ ఎస్ఐ కృష్ణ, సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ భాస్కర్

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- నూతన రైస్ మిల్లు ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదన
- రూ.45లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

నవతెలంగాణ-రాయికల్

ప్రత్యేక తెలంగాణతో పల్లెల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుని నిధులు కేటాయిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు.రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో రూ.45లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం నూతన పదవీ బాధ్యతలను స్వీకరించగా పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2004 నుండి 2014 వరకు 2014 నుండి ఇప్పటివరకు ఏం అభివృద్ధి జరిగిందో లెక్కలతో సహా ఉన్నాయని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. రాయికల్ మహిత పూర్ మధ్య నూతన బ్రిడ్జి నిర్మాణం, 800 మంది రైతులకు ఇప్పటి వరకు 15 కోట్ల రైతుబంధు, 400 మంది ఆడబిడ్డలకు ప్రతి నెల 2 వేల చొప్పున ఇప్పటివరకు ఒక్కొక్కరికీ లక్షా 80 వేల పైన నిధులు వారి ఖాతాలో జమ అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మాండ్లు,ఎంపీపీ సంధ్య రాణి సురేందర్ నాయక్,జడ్పీటీసీ అశ్విని జాదవ్, మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారం పెల్లి రాణి సాయి కుమార్, వైస్ చైర్మన్ బార్కం మల్లేశం,సర్పంచ్ అజారుద్దీన్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్,యూత్ మండల అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



మేడిపల్లిలో...



మల్యాల మండలంలో..

వెల్గటూర్ :ఎండపెల్లి మండలంలోని రాజారాం పల్లె అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు స్రీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన్న చేశారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఆండల్, పారా మెడికల్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

మెట్ పల్లి :మెట్‌పల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేయడాన్ని స్వాగతిస్తూ టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వనికీ రుణపడి ఉంటామన్నారు.

కోరుట్ల : మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలు తాగిస్తే పాపకు ఇమ్యూనిటి శక్తి వస్తుందని, తల్లిపాలు తాగించాలని, ఉద్యోగుస్తులైన తల్లిదండ్రులు పిల్లలకు తల్లి ముర్రి పాలు తాగంచాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఇప్ప మంగ రాజేందర్, ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ పొలాస రాజమౌళి, వార్డు మెంబర్‌లు, ఎంపీడీవో నీరజ కార్యదర్శి శేకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, షైనిమాద్య, హెల్త్ డిపార్ట్‌మెంట్ దేవిప్రసన్న,అంగన్‌వాడి టీచర్‌లు ఇందిరమ్మ, సుమలత, ఆశవర్కర్‌లు సుమ పాల్గొన్నారు.

జగిత్యాలటౌన్: జగిత్యాల అర్బన్ మండలంలోని మోతే గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల సంబంధించి పోస్టర్స్, వీడియోలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ఎం వీరలక్ష్మి, గ్రామ సర్పంచ్ సురకంటి స్వప్న, వార్డు సభ్యులు ఎం.లక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్ ఎస్. స్వరూపరాణి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ఎం.శ్రీధర్, స్వయం సహాయక గ్రూపు సభ్యులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మేడిపల్లి: మేడిపల్లి, భీమారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. తల్లిపాలు చాలా శ్రేష్టమైనవి అని, మొదటగా వచ్చే ముర్రుపాలు వ్యాధి నిరోధక శక్తిని కలిగి ఉంటాయని తెలిపారు. అలాగే 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, ఎంలు ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీకార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మల్యాల: మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో గల అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి మాట్లాడుతూ.. తల్లి పాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ సమావేవంలో అంగన్‌వాడీ టీచర్, సంతోషి, అయా రేణుక పాల్గొన్నారు.

సానిటేషన్ పనులు పకడ్బందీగా చేపట్టాలి

- జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత

నవతెలంగాణ-జగిత్యాల

జిల్లాలోని అన్ని గ్రామాల్లో సానిటేషన్ పనులు పకడ్బందీగా చేపట్టాలని జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో సీఈవో రామానుజాచార్యులు, డీపీవో ఓదేవరాజ్, డీఎంహెచ్‌వో డాక్టర్ పి. శ్రీధర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు వృథా, మురుగు నీరు రోడ్లపై నిల్వ లేకుండా చేయాలని, వాటిపై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు మంకీ ఫుడ్ కోర్టులను సందర్శించి ఏ లక్ష్యంతో ఏర్పాటు చేశారో దానికి అనుగుణంగా తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకోని ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా ప్రత్యేక దృష్టి వహించి విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



పాత్రికేయుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కోరుట్ల

కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ గుండేటి కిరణ్ కుమార్ గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (ఐజేయూ) అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి మ్యాకల శివ, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, సంయుక్త కార్యదర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, షేక్ సాజిత్. మసూద్, మోసిన్, కోరుట్ల పాత్రికేయులు ముబీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రతి విద్యార్థి ఒక్కో మొక్కను నాటాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ- జగిత్యాల

విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్రమంలో ఒక్కో మొక్కను నాటాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రోటరీ క్లబ్, ఆపి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు వికలాంగులకు వీల్ చైర్స్‌లను ఎమ్మెల్యే అందజేశారు. రోటరీ ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ మంచాల కృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, అధ్యక్ష కార్యద ర్శులు ఏవీ ఎల్ ఎన్ చారి, ఎన్. రాజు, జిల్లా సంక్షేమశాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, మున్సిపల్ కమిషనర్ జి. అనిల్‌కుమార్, డీఈ రాజేశ్వర్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీయర్ శ్రీకాంత్‌తో పాటు కళాశాల ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ పడాల తిరుపతితో పాటు వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్, పాల్గొన్నారు.



మొక్కలు అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్రామ పంచాయతీ కార్మికురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహింపట్నం మండలంలోని గోదూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న గడ్డం వసంత ఆమె భర్త గడ్డం మురళి ఇద్దరూ ప్రమాద వశాత్తు బైక్ నుంచి పడి తీవ్ర గాయలయ్యాయి. ఇబ్రహింపట్నం పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షుడు,సామాజిక సేవకులు, వేములకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ అధ్వర్యంలో మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి రూ.25వేల ఆర్థిక సాయం వారి కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పిరీ రాజన్న పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

పారిశుధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి పట్టదా?

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా



మాట్లాడుతున్న కూతుబోద్దీన్

నవతెలంగాణ -మెట్‌పల్లి

పారిశుధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి ఎందు పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో గల ప్రతి వార్డులో కార్మికులు ఉదయం నుంచి పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని, 20,30 ఏండ్లుగా పని చేస్తున్నా వారిని పర్మినెంట్ చేయడం లేదన్నారు. ఇతర విభాగాల్లో 15 ఏండ్ల సర్వీస్ ఉంటే వారిని రెగ్యులర్ చేస్తారని, కానీ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పారిశుధ్య కార్మికులకు యూనిఫాం, షూ, గ్లౌస్‌లను పంపిణీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముద్దం ప్రశాంత్, కోరే రాజ్‌కుమార్, గద్దల భరత్, నీరేటి రాజ్‌కుమార్, రవి కిషోర్, యండి సమీర్, కల్లెడ జీవన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రణభేరి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- మల్యాల

ఈనెల 6న చొప్పదండిలో జరిగే బహుజన రణభేరి సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి, అడ్వకేట్ మంద రవీందర్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మునుగురి నివాస్‌తో సభ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద రవీందర్ మాట్లాడుతూ..ఈ సభకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరు కానున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు మునుగూరి నివాస్,బీఎస్పీ నాయ కులు మునుగూరి అజయ్, కట్కూరి కర్ణాకర్,మల్యాల ప్రభాస్, గుడిసె గౌతమ్, మల్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-రాయికల్

భారీ వర్షాల వరదకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో ఇటిక్యాల్, కొత్తపేట, మూటపల్లి, భూపతిపూర్,రామోజీపేట గ్రామాల్లో వరద ప్రభావంతో తెగిపోయిన కల్వర్టులు,రోడ్లు పరిశీలించి ఇళ్లలోకి వరదనీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారీ వర్షాలకు వరద నీరు పంట పొలాల్లో ఉధృతంగా ప్రవహించి సుమారు వెయ్యి ఎకరాలకు పైగా పంట పొలాల్లో పంటలు నీట మునిగి ఇసుక మేట వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఖరీఫ్ ఆరంభంలో నాలుగు రోజుల పాటు కురిసిన వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయన్నారు. నీట మునిగిన పంట పొలాల జాబితాను సేకరించి ఎకరా పంట నష్టపరిహారం రూ.50 వేల చొప్పున రైతులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాటిపల్లి రాజశేఖర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నాయకులు మండ రమేష్, చింతలపల్లి గంగారెడ్డి, కాటిపెల్లి గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఏలేటి రాజేందర్, ఆరే శ్రీనివాస్, రాజేందర్ గౌడ్,హరీష్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో ముందంజ..
అభివృద్ధిలో వెనుకంజ

విలీన గ్రామాల్లో సమస్యల తిష్ట

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

ఐదేండ్ల కిందట కార్మిక క్షేత్రం సిరిసిల్ల పట్టణంలో ఏడు గ్రామాలను విలీనం చేశారు కానీ అవి ప్రస్తుతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. విలీన గ్రామాల్లో 16,451మంది జనాభా ఉండగా ఎనిమిదివేల ఇండ్లు ఉన్నాయి. పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ శివారు పల్లెలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆ ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. పట్టణంలో గ్రామాలు విలీనం కావడంతో పనులు జరుగుతాయేమోనని అనుకుంటే ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మౌలిక వసతుల కల్పనకు నోచక నానా ఇబ్బందులు పడుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉన్న మట్టి రోడ్లు ఎత్తుపల్లాలతో అధ్వానంగా తయారయ్యాయి. మురుగునీరు ఇండ్ల మధ్యనే నిల్వ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. చేతిపంపులు చెడిపోయినా పట్టించుకునే వారు లేరు. శివారు గ్రామాల ప్రజలకు కనీస వసతులు కరువై సమస్యలతోనే కాలం వెళ్లదిస్తున్నారు



పెద్దూరులోని గ్రామపంచాయతీ ఉన్న సమయంలో నిర్మించిన మురుగు కాలువలోని పేరుకుపోయిన చెత్త నిలువలు

కానరాని అభివృద్ధి

సిరిసిల్ల పురపాలక సంఘంలో విలీనమైన సర్దాపూర్, జగ్గారావు పల్లె, పెద్దూరు, చిన్న బోనాల, పెద్ద బోనాల, రాజీవ్ నగర్, ముష్టిపల్లి, రగుడు, చంద్రంపేట తదితర శివారు పల్లెల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది మురుగు కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తుంది. రగుడు తదితర ప్రాంతాల్లో వీధిదీపాల సౌకర్యం పూర్తిస్థాయిలో లేదు. అనేక కాలనీలో ప్రజలు అంధకారంలో ఉంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రూ. 36.50కోట్లతో ఎల్ఎండీ నుంచి సిరిసిల్లకు నీటి సరఫరా చేశారు. శివారు గ్రామాలకు పైపులైన్ లేకపోవడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. శివారు గ్రామాల్లో ఎత్తు ప్రాంతాలకు ఇప్పటికీ కులాయినీటి సరఫరా లేదు. మిషన్ భగీరథ పైపులు వేసినప్పటికీ అవి లీకేజీలమయంగా మారాయి. శివారు గ్రామాల్లో 20కిలోమీటర్ల కచ్చా మురుగు కాలువలు, పక్కా మురుగు కాలువలు నిర్మించాల్సి ఉంది. 20 కిలోమీటర్ల మేర మట్టి రోడ్లు ఉన్నాయి. ఐదేండ్లు అయినప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



సిరిసిల్లలోని విలీన ప్రాంతమైన చిన్న బోనాలలో మురుగు కాలువ లేని దశ

వంద శాతం పన్ను వసూలు

సిరిసిల్ల పట్టణంలో విలీనమైన ఏడు గ్రామాల్లో పురపాలక సంఘం వంద శాతం పన్నులను వసూలు చేసింది. పన్నుల చెల్లింపులో విలీన గ్రామాలు మొదటి స్థానంలో ఉండగా అభివృద్ధిలో మాత్రం చివరి స్థానంలో నిలిచిపోయాయి. రోడ్ల వెంట పచ్చదనం కోసం మొక్కలు నాటారే తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు కనిపించడం లేదు. మంత్రి కేటీఆర్ పట్టణంలోని వార్డులకు నిధులు వెచ్చిస్తూ అభివృద్ధి చేస్తున్నారని విలీన గ్రామాల్లో అభివృద్ధిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విలీన గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది కొరత వేధిస్తున్నది. చెత్త నిలువలు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పేరుకు పోతున్నాయి. మురుగు కాలువల్లో మురుగును తొలగించడం లేదు. పట్టణంలో పారిశుధ్యంపై



పెద్దూరులోని కనిపించని సిసి రోడ్ల.

చూపిన శ్రద్ధను విలీన గ్రామాల్లో చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఏండ్ల కిందట నిర్మించిన మురుగు కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. దోమలు స్వైరవిహారంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఆయా గ్రామాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

విలీన గ్రామాల అభివృద్ధికి నిధులు



శివారు గ్రామాలకు నిధులు వెచ్చిస్తున్నాం. జనాభా ప్రాతిపదికన వారికి నిధులు వస్తున్నాయి. విలీన గ్రామాలకు వార్డుకు రూ.75లక్షల చొప్పున వెచ్చించి అభివృద్ధి పనులు చేశాం. ప్రస్తుతం కొద్ది రోజుల్లోనే విలీన గ్రామాల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ప్రభుత్వం విడుదల చేయనుంది. శివారు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం.

– అన్సారి, జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా

వరద బాధితులను ఆదుకుంటాం



అధికారులతో మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ - కొనరావుపేట : భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో వరద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మామిడిపెల్లి బహుశా పేట మరిమడ్ల గ్రామంలో అధికంగా పంట పొలాల్లోకి ఇసుక మెట్లు వచ్చి రైతులకు ఇబ్బంది జరిగిందని బహుశా పేటకు చెందిన ఓ ఇసుక కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఇసుకను చూడడం వలన మూలవాగు ప్రవహించి పంట పొలాల నుండి ప్రవహించిందని సదరు కాంట్రాక్టర్ పై చర్యలు చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మండలంలో 539ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని, 28ఇల్లు కూలిపోయినాయని వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, తాసిల్దార్ రజినీకాంత్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో వెంకట్రావమ్మ సర్పంచులు మలయాళ దేవయ్య కదిర శ్రీనివాస్, ఏఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతుకు అపార నష్టం..



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - కొనరావుపేట : ప్రభుత్వా నిర్లక్ష్యంతోనే రైతుకు అపార నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుంకేటి అవినాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని మామిడిప, బావుసాయపేట గ్రామాలలో తీవ్రంగా నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను వారు పరిశీలించి మాట్లాడారు. మూలవాగుపై చెక్ డ్యాం అవగాహన లేకుండా కట్టడం వలన, వాగు అలాగే దాని మీదికి ఒక అర కిలోమీటర్ పరిధిలో ఇసుక రీచ్ ఇవ్వడం వలనే భారీ నష్టం జరిగిందన్నారు. పంట పొలాలు చూస్తే పరిస్థితి కళ్ళకు రక్తం వచ్చేలా ఉన్నదని, వెంటనే రైతులకు నష్టపరిహారం అందించకపోతే కాంగ్రెస్ పక్షాన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి, భైరగోని నందు, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, వెంగలి వెంకన్న గౌడ్, పోకల అశోక్, శ్రీనివాస్ గౌడ్, జవాజి రాములు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహెబ్, అర్బన్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లింగయ్య, రవీందర్ రెడ్డి, ధర్మయ్య గ్రామ అధ్యక్షులు నంద్యాడపు సాగర్, జూకంటి మల్లేశం, ప్రేమ్ చంద్, ఎక్కలదేవి శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టర్ పట్టా పొందిన విద్యార్థికి చదువు నేర్పిన గురువుల సన్మానం



జీషన్‌ను సన్మానిస్తున్న విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ జీషన్ అనే విద్యార్థి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదివి మంచి జిపిఏ సాధించడమే కాకుండా కామినేని మెడికల్ కళాశాలలో డాక్టర్ పట్టా పొందినందుకు మంగళవారం విజ్ఞాన్ పాఠశాల లో కరస్పాండెంట్ ఎండి లతీఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ లతీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఇష్టంతో చదివితే జీషన్ లాగా డాక్టర్లు అవుతారన్నారు. మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో అభివృద్ధి చెంది డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, సాఫ్టువేర్ రంగంలో ఉన్నారన్నారు. విద్యార్థులు తమ తల్లి, తండ్రి ఆశయాలను, చదువు నేర్పిన గురువులకు మంచిపేరు తీసుకురావడం జరుగుతుందన్నారు. పాఠశాలలో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణులవడమే కాకుండా జిల్లాలోనే అధిక 10 జిపిఏ సాధించారన్నారు. గురువులు పాఠశాలలో మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. అట్టి విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటేనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శరత్ కుమార్, నయిమున్నిసా, హమీదా, అషులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించిన ఎంపీటీసీ



అవగాహన కల్పిస్తున్న ఎంపిటిసి.

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాడ్ సమాచార ప్రదర్శనతో మంగళవారం ఎంపీటీసీ నాగరాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం ద్వారా ఎవరికి ఓటు వేస్తున్నామో తెలుసుకునేలా ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలోని పలువురు యవకులకు కొత్తగా ఓటరు కార్డు రావడంతో వారు ఎలా ఓటు వేయాలో వారికి అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగంచుకుంటున్న చాలా మందికి ఎవరికి ఓటు వేశారో తెలియక సతమతమవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా సమాచార వాహనాన్ని పంపించి ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజలను మేల్కొల్పుతోందని, ఎంపీటీసీ పందిర్ల నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కొర్రి సునిత, ఎం.కవిత, జూనియర్ అసిస్టేంట్లు శంకరయ్య, ఆంజనేయులు, బాలకృష్ణ, పోలీసు అధికారి రవీందర్‌రావు, పలువురు గ్రామ ప్రజలు, సీఏలు పాల్గొన్నారు.

పశువులకు వ్యాక్సినేషన్ వేయించాలి



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచ్ ముక్క శంకర్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట :

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట గ్రామంలో పశువైద్యాధికారిని రేణుక ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్క శంకర్ మాట్లాడుతూ గ్రామస్తులు పశువులకు వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. పశు సంపదతో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్నపేట సర్పంచ్ ముక్క శంకర్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలలోనే పోషకాలు మెండు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : తల్లిపాలలోనే పోషకాలు మెండుగా ఉంటాయని, అప్పుడే పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలు పట్టించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని రాజన్న సిరిసిల్ల జిల్లా పెడియాట్రిషన్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్‌రావు అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలో పెడియాట్రిషన్ అకాడమీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్‌రావు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి కావాల్సినంత పోషకాలను కలిగి ఉంటుందని, ప్రతి ఒక్కరూ తల్లిపాలని తమ పిల్లలకు ఆరు నెలల వరకు తప్పకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. ఇప్పుడున్న పిల్లలను సగం కంటే తక్కువగా పైగా తల్లిపాలు లభిస్తున్నారని తెలిపారు. డాక్టర్ కందేపి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డలందరికీ తొలి టీకా లాంటివని, ముర్రుపాలు వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలను తప్పకుండా పట్టించాలని తెలిపారు. అనంతరం డాక్టర్ జి. సురేంద్రబాబు మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా ప్రయోజనాలు ఉంటాయని, బిడ్డకి పాలు ఇవ్వడం ద్వారా తల్లి గర్భధారణ సమయంలో పెరిగిన బరువును తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. బిడ్డకు పాలు ఇచ్చే స్త్రీలలో మధుమేహం రక్తపోటు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని, రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు సైతం తక్కువగానే ఉంటాయని పేర్కొన్నారు. పాలు ఇవ్వడం ద్వారా ప్రసవం అనంతరం జరిగే రక్తస్రావం కూడా తగ్గుతుందని, తద్వారా తల్లికి మానసిక ఆనందం కలుగుతుందని, బిడ్డకి తల్లికి మధ్య ఆత్మీయ బంధం పెరిగి మాతృభావన మరింత బలపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పెడియాట్రిషన్ అకాడమీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ గోపీనాథ్, డాక్టర్ శృతి, డాక్టర్ నలిని, డాక్టర్ లిఖిత, డాక్టర్ సాయికుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న పిల్లలవైద్య నిపుణులు

సమస్యలు పరిష్కారించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం

వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం

నవతెలంగాణ - వేములవాడ : తమ న్యాయమైన డిమాండ్లను, వృత్తిరీత్యా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వేములవాడ అర్బన్, రూరల్ మండలాల గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిమాండ్ల సాధనే లక్ష్యంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 23వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మంగళవారం వేములవాడ అర్బన్, రూరల్ మండల ఎంపీడీఓ కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం, సిఐటియు, నాయకులు ముక్తికాంత అశోక్, అన్నల్ దాస్ గణేష్ లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులను ఆదుకోవాలని ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల అభివృద్ధి అధికారి చిరంజీవికి పంచాయతీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు. గత 27 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎల్లారెడ్డిపేట మండల గ్రామ పంచాయతీల పారిశుధ్య కార్మికులు తాత్కాలిక కార్మికులను పెట్టి తమను అవమానించవద్దని, తమ కోరికలు నెరవేర్చి ఆదుకోవాలని కోరారు. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించక పోవడం బాధకరమని అన్నారు. అధికారులు పోటీ కార్మికులను పెట్టి పనులు చేయించడం తమను అవమానించడమే అని అన్నారు. తమకు పోటీగా కార్మికులను పెట్టవద్దని ఎంపిడివోను పారిశుధ్య కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికుల గౌరవ అధ్యక్షుడు రేసు రాజయ్య, అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నారాపురం నర్సయ్య, బాయికాడి లక్ష్మి, కోశాధికారి శంకర్, లక్ష్మి రామవ్వ, రాజు, రమేష్, రాములు, మంజులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొనరావుపేట : తమ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు ముట్టడించారు. అధికారులను కార్యాలయంలోనికి వెళ్లకుండా కూర్చున్నారు. వెంటనే మా సమస్యలు ప్రభుత్వం పట్టించుకునే విధంగా చూడాలని అధికారులను మొరపెట్టుకున్నారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణకు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు, ఎల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - రుద్రంగి : 27రోజులుగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న శాంతి యుత సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ రుద్రంగి మండల ఇన్‌చార్జి కట్కూరి శంకర్, చందుర్తి మండల ఇన్‌చార్జి కోరుట్ల రమేష్ అధ్వర్యంలో చందుర్తిలో మద్దతు తెలుపడం జరిగింది. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 1300మంది అమరుల త్యాగమే తెలంగాణ రాష్ట్రమని అన్నారు. గత 27రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దొరల నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. 60వ జీఓను అమలు చేయాలని వారికి కనీస వేతనం రూ.19,500ఇవ్వాలని పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డ్‌లు ఇవ్వాలని అలాగే ప్రమాదవ శాత్తు కార్మికులకు ఏదైనా జరిగితే వారి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యం అవుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి సుంచూ అనిల్, వేములవాడ నియోజకవర్గం బిట్ సెల్ కన్వీనర్ కాదాసు మహేందర్, నాయకులు ముద్గంపల్లి బాబు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



వేములవాడ : ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు



ఎల్లారెడ్డిపేట: ఎంపీడీవో కి వినతి పత్రం అందిస్తున్న సిబ్బంది



కొనరావుపేట : ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు



రుద్రంగి : కార్మికులకు మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

ఎమ్మెల్సీగా కుర్రా సత్యనారాయణ నియామకం పట్ల హర్షం

నవతెలంగాణ - వేములవాడ : అట్టడుగు వర్గానికి చెందిన కుర్రా సత్యనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఏరుకల కులస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ గురువును మించిన శిష్యులుగా ఏకలవ్యుడి వారసులగా ఆనాటి చరిత్ర తమదని, అలాంటి తమకు గత ప్రభుత్వాల్లో అడుగడుగునా అవమానాలు జరగగా నేడు కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ ప్రభుత్వంలో అడుగడుగునా నీరాజనాలు అందుతున్నాయన్నారు. ఇది కదా కేసీఆర్ పాలనకు నిదర్శనమని, అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సీఎం కేసీఆర్ అని అన్నారు. అట్టడుగు వర్గానికి చెందిన 'కుర్రా సత్యనారాయణ'కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, ఎమ్మెల్సీ పదవి తమ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, చట్ట సభల్లో తమ వాణిని వినిపించేందుకు, తమ సమస్యలను విన్నవించేందుకు కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీగా నియమించడం హర్షించదగిన విషయమని, ఈ క్రమంలో సీఎం కేసీఆర్‌కు ఏరకుల కులస్తులం ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్‌తోపాటు మానుపాటి తిరుపతి, కుతడి బాలయ్య, సుల్తాన్ తిరుపతి, సుల్తాన్ బాలయ్య, కోనేరు దుర్గయ్య, సార్ల సంజీవ్, పల్లకొండ అమర్, మానుపాటి రవి, సుల్తాన్ లక్ష్మన్, అనుముల నాగరాజు, సుల్తాన్ వెంకటేష్, సార్ల రాజు, సార్ల సాయిలు, వెంకటేష్ పాల్గొన్నారు.



కేసీఆర్, కేటీఆర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎరుకల కులస్తులు

జర్నలిస్టుల పోస్ట్‌కార్డు ఉద్యమం



పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

నవతెలంగాణ - గంభీరావుపేట : మండలంలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంట నే పరిష్కరించాలని టీయూ డబ్ల్యూజే చేపట్టిన పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా మంగళ వారం గంభీరావుపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తపాల కార్యాలయం ముందు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాపగారి యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు గాండ్ల రవీందర్, మండల శాఖ నాయకులు పెద్దిరాజు, అరిగి రమేష్, అర్జున్ రెడ్డి, బ్రహ్మాచారి,సదత్ అలీ, సంతోష్ చారి, పాల్గొన్నారు.

వరద నష్టాన్ని అంచనా వేసి నిధులు మంజూరు చేయండి

పణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ను కోరిన ఎమ్మెల్యే రమేష్ బాబు

నవతెలంగాణ - వేములవాడ : భారీ వర్షాలు కురిసి, వరదలకు వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా నష్టం వాటిల్లిందని, త్వరితగతిన నష్టం అంచనా వేసి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ను ఎమ్మెల్యే రమేష్ బాబు కోరాడు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లో వినోద్ కుమార్ ను కలిసిన ఎమ్మెల్యే పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో అనేకచోట్ల వంతెనలు, రహదారులు చెడిపోయాయని, అనేక పంటలు దెబ్బతిన్నాయని, వెంటనే పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ తో మాట్లాడి నిధుల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులతోపాటు బీసీ బంధు వంటి అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే తెలిపాడు.



వినోద్ కుమార్ తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్ బాబు

మరిమడ్లలో దొంగతనం..

- బంగారు అభరణాలతో పాటు నగదు చోరీ - పోలీసులు అదుపులో దొంగ
- వెల్లడించని పోలీసులు

నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని మరిమడ్ల గ్రామంలో ఓ ఇంట్లో బంగారు ఆభరణాలను గుర్తు తెలియన వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన తిక్కల భూంరాజు అనే ఇంటికి తాళం వేసి ఉండగా, తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి అర తులం బంగారు అభరణాలతో పాటు రూ.5 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. భూంరాజు పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి పొలం దగ్గరకు వెళ్లడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘాతుకాని పాల్పడినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితుడు పోలీస్లకు ఫిర్యాదు చేయడం కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ దొంగతానికి పాల్పడిన వ్యక్తిని పోలీస్లు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు తెలిసింది.

మండల కేంద్రంలో కలుషిత నీరు

మిషన్ భగీరథ నీటి సరఫరాపై పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ - కొనరావుపేట : ఇటీవల కురిసిన వానలతో తాగు నీరు కలుషితమైంది. కలుషితమైన నీరునే మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా సరఫరా స్తున్నారు. నీరంతా మురికి కావడంతో తాగేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కలుషిత మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే సీజనల్ వ్యాధుల ద్వారా ఇబ్బందులు పడుతున్న స్థానికులకు, కలుషిత తాగు నీరు సరఫరా చేయడంతో వంట చేసేందుకు, దాహం తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కలుషిత నీరు సరఫరా అవుతోందని అధికారులకు, పాలకులకు విన్నవించుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఇప్పటికే ఇటీవల కురిసి వానలతో వ్యాధుల బారిన పడుతున్న తమకు కలుషితమైన నీటి సరఫరా చేస్తే మరిన్ని రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, స్వచ్ఛమైన తాగు నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

తపాల ప్రమాద బీమాతో జీవితం ధీమా

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తపాలా బీమాతో భవిష్యత్తు కు మరింత ధీమా ఉంటుందని తపాలా శాఖ పెద్దపల్లి డివిజన్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. సోమవారం తురకల మద్దికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేవలం రూ.399తో రూ.10లక్షలు ప్రమాద భీమా కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించిందన్నారు. తపాల శాఖ ప్రమాద భీమా పాలసీ కోసం సమీప తపాల కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. అనంతరం ప్రమాద వశాత్తు మరణించిన ఆవుల మహేందర్ కుటుంబానికి 10లక్షల చెక్కును అందించారు. పోస్టల్ అధికారులు మోహన్, సత్యనారాయణ, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్, నాగరాజు, మద్దికుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శంకరయ్యవైస్ ఎంపీపీ రాజయ్య, సర్పంచ్ జయప్రద సంజీవరెడ్డి ఉన్నారు.



చెక్కును అందిస్తున్న డివిజన్ ఎస్పీ ప్రభాకర్

ఆందోళన చెందవద్దు... అండగా నిలుస్తా

- వరద ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు
- వరద బాధితులకు జడ్పీ చైర్మన్ మధు భరోసా

నవతెలంగాణ-ముత్తారం

వరద బాధితులు ఆందోళన చెందవద్దని, అందరికీ అండగా నిలుస్తానని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. భారీ వర్షాలకు ముత్తారం మండలంలో గోదావరి, మానేరు నదులు ఉప్పొంగి పరివాహక గ్రామాలు మరోసారి వరద ముంపునకు గురికాకుండా నివారణకు శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు చేపడుతామని ఆయన తెలిపారు. ముత్తారం మండలంలోని మానేరు, గోదావరి పరివాహక గ్రామాలైన ఓడేడు, ముత్తారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డితో కలిసి ఆయన సందర్శించచారు. నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వారం రోజుల పాటు బారీ వర్షాలు కురవడంతో గోదావరి, మానేరు పరివాహక ప్రాంతాల్లోని పంట పొలాలు నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంథని ముత్తారం మండలంలో 3800 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని, 725 ఎకరాల్లో వరి, 575ఎకరాల్లో పత్తి పంట నీట మునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథ మిక అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. వరదలో భారీ ఎత్తున నష్టం జరిగిందన్నారు. ఆ నష్టాన్ని పూడ్చేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం, కలెక్టర్ దష్టికి తీసుకెళ్తామన్నారు. పెద్ద ఎత్తున పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో పాటు పంట భూములు కోతకు గురయ్యాయని, ఇసుక మేటలు వేసి పంట పొలాలకు చెందిన రైతులు ఇసుకను తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించేందుకు జిల్లా కలెక్టర్, ప్రభుత్వంతో మాట్లాడుతామన్నారు. అయితే భద్రాచలంలో వరద ముంపు నివారణకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఇక్కడ ఫ్లడ్‌బ్యాంక్ నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, స్థానిక సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఉప సర్పంచ్ దేవనూరు భాను కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్ ఉన్నారు.



పరిశీలిస్తున్న పెద్దపల్లి చైర్మన్ చైర్మన్ పుట్ట మధు

డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు అందించాలి

నవతెలంగాణ- పెద్దపల్లి టౌన్

పెద్దపల్లిలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, లేని పక్షంలో పది రోజులలో ఎమ్మెల్యే ఇల్లును ముట్టడిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారపు పర్వతాలు,పట్టణ అధ్యక్షులు రాజం మాహంత కృష్ణ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కూనారం రోడ్డులో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం లక్కీ డ్రా లో ఎంపిక చేసిన లబ్ధి దారులతో కలిసి సందర్శించేందుకు వెళ్తున్న బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలారాపు పర్వతాలు, పట్టణ అధ్యక్షులు రాజం మహంత కృష్ణ లు మాట్లాడారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, బిజెపి నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



బిజెపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభలను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్,పద్మశాలి సంఘ నాయకులు దాసరి ఉషలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జెండా చౌరస్తాలోని కాన్సిరాం విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో బిసి సంఘం నాయకులతో కలిసి అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభ వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మంథనిలో పోస్ట్ కార్డుల ఉద్యమం



పోస్టు కార్డులు డబ్బులు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న మంథని జర్నలిస్టులు

నవతెలంగాణ-మంథని

జర్నలిస్టులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)ఆధ్వర్యంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు సీఎం కేసీఆంకు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా మంథనిలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైనదన్నారు. అనేక సార్లు సీఎం కేసీఆర్ జర్నలిస్టులను ప్రశంసించారని, ఉద్యమ నేతగా, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా జర్నలిస్ట్ లకు అనేక హామీలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు సమ్మయ్య,జిల్లా సహాయ కార్యదర్శి కొమురోజు చంద్రమోహన్, జిల్లా కోశాధికారి పెండ్యాల రామ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిలివేరి మహేందర్, మంథని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, జర్నలిస్టులు కొమురోజు మారుతి, మాజీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్ల బాపు, రాజు, నాగరాజు, బసాని సాగర్ పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ-మంథని

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతోనే గడపగడపకు అందుతు న్నాయని బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం మంథని మండలం ఖానాపూర్ గ్రామానకి చెందిన సంగెం సంతోష్‌కు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా మంజూరైన రూ.27,500 విలువ చేసే చెక్కును జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట వెంకటమ్మ రామయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మల్లయ్య, ఉపసర్పంచ్ మంథని మల్లేష్, కో ఆప్షన్ సభ్యుడు అమ్మకుంటి సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు సంగెం అభిలాష్, నాయకులు పుట్ట శంకర్, దాసరి శంకర్, దాసరి ధర్మేందర్, సంగెం చందు, నారమల్ల చందర్, రంగు కొమురయ్య పాల్గొన్నారు

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించడం సరికాదు

నవతెలంగాణ-మంథని

ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు పంటనష్టం జరిగి, ఇళ్ళల్లకు నీళ్ల వచ్చి భాదలో ఉన్న నాగేపల్లి గ్రామస్తులకు అండగా నిలిచి, ధైర్యము చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబును జడ్పీ చైర్మన్ పుట్ట మధు విమర్శించడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్ ఎరుకల ప్రవీణ్ కొండ మహేందర్లు మాట్లాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శశిభూషణ్ కాచే,అజీంఖాన్,రావికంటి సతీష్,పెరవేన లింగయ్య, మంథని రాజేష్,నాగుల రాజయ్య, దొరగోల్ల శ్రీనివాస్, బూడిద శంకర్, మాచిడి రమేష్ గౌడ్, కొలకాని ఆకాష్, పంచిక కుమార్, సత్తయ్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-గోదావరిఖని:

ముత్తారం మండలం మద్దిర్యాల గ్రామంలో పెద్దపల్లి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జల్ద అరుణశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మద్దిరాల గ్రామంలో నర్సరీని సందర్శించి, నిర్వహణ సరిగా తెలిపారు. గ్రామంలో పారిశుధ్య, మురుగు కాలువల నిర్వహణపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శిని మందలించి, పనుల్లో రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీపీవో చంద్రమౌళి, ఎఫ్ఆర్‌వో నాగయ్య, ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ప్రజలున్నారు.



తనిఖీలు చేస్తున్న అదనపు కలెక్టర్

వైభవంగా లక్ష్మీనారసిహ యాగం

నవతెలంగాణ జూలపల్లి

పరమ పవిత్రమైన అధిక శ్రావణమాసం ఏకాదశి శనివారం పురుషోత్తమ మాసమును పురస్కరించుకొని పరమ పవిత్రమైన అతి ప్రాచీనమైన దివ్య క్షేత్రమైన పెద్దాపూర్ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా లక్ష్మీ నరసింహ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాచార్యులు.. కల కుంట్ల గోపాలకృష్ణమాచార్యులు, కొదమగుల్ల రమణాచార్యులు, అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల మాధవి రామ కృష్ణారెడ్డి, ధర్మపురి బిజెపి ఇన్చార్జ్ కన్నం అంజయ్య, బివైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల భారతి జ్యోతిబాస్, స్వేట్ సర్పంచ్ గుజ్జుల రమా వేణుగోపాల్ రెడ్డి. పెద్దపల్లి వికాస్ తరంగిణి అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



యాగంలో పాల్గొన్న కమిటీ సభ్యులు భక్తులు

స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

స్వరాజ్యం నా జన్మహక్కు దానిని సాధించి తీరుతాను అంటూ నినదించి, యావత్ భారతావనిలో స్వరాజ్య కాంక్షను బలపరచిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి కొనియాడారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ ఓప్రకటన విడుదల చేశారు. బాలగంగాధర్ తిలక్ జాతీయవాదిగా, సంఘసంస్కర్తగా భారతజాతీయోద్యమ పితగా పేర్కొంటారని తెలిపారు. జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించి దేశవ్యాప్తంగా సామాన్యప్రజల్ని ఆ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో అమోఘమైన పాత్ర పోషించాడని తెలిపారు. బాలగంగధర తిలక్ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి పిలుపునిచ్చారు.

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కేసీఆర్ పాలన

- మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ-మంథని

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన అందిస్తున్నారని, ఇందుకు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడమే ఇందుకు నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల మంథని ఆర్టీసీ డిపోలో కార్మికులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో సకల జనుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటం మరువలేనిదన్నారు.సకల జనుల సమ్మెతోనే ఢిల్లీ గద్దెలు కదిలి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమాన్ని ముందుకు నడిపించిన అన్ని వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ గుర్తింపు ఇస్తున్నారని ఆమె అన్నారు. ప్రైవేటు రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విష యమన్నారు.అనేక ఏండ్లుగా ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తీపి కబురు అందించారని, సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి తీసుకున్న నిర్ణయం మరువలేనిదన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంతో పాటు తాము కార్మికులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు, ప్రజాప్రతినిధులు

రానున్న రోజులలో ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తాం

- భారీ వర్షాల కారణంగా ఉత్పత్తికి అంతరాయం
- సింగరేణి ఆర్జీ 1లో 84శాతం బొగ్గు ఉత్పత్తి
- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో జులై మాసంలో 3,16,700 టన్నుల లక్ష్యానికి గాను 2,65,739 టన్నులతో 84శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి అంతరాయం కలిగిందని, రానున్న రోజులలో ఉత్పత్తి లక్ష్యాలను సాదిస్తామని జీఎం తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1591 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా, 1380 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదేవిధంగా 122 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు. 13 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగిందని, ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1515 మందికి లబ్ధి చేకూరటం జరిగిందని జియం తెలిపారు. సిపిఆర్‌ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5308 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని, 4911 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 397 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి ఉందని తెలిపారు. వర్షాకాలం దష్ట్యా జీడికే 5 ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగ కుండా తగు చర్యలను చేపట్టటం జరుగుతుందన్నారు. క్వారీలో వర్షపు నీటిని తరలించుటకు హై కెపాసిటీ మోటార్లను ఏర్పాటు చేశామని జీఎం తెలిపారు. బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నామని, ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించడానికి కలిసి కట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. ఉపరితల, భూగర్భ గనులలో రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎస్ఓటూజీఎం రాంమోహన్, ఓసిపి 5 పిఓ చంద్రశేఖర్, ఏజంట్ బానోతు సైదులు, ఏజీఎం సివిల్ నవీన్, ఇతర అధికారులు మదన్ మోహన్, బాల సుబ్ర హ్మణ్యం, అంజ నేయ ప్రసాద్, నరేస్ చక్రవర్తి, ప్రభాకర్, శ్రీనివాస్, బంగారు సారం గపాణి, వీరారెడ్డి, శ్రీ హర్ష ఉన్నారు.



ఉత్పత్తి వివరాలను వెల్లడిస్తున్న జీఎం

భద్రతభావం కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎసిపి తులా శ్రీనివాస రావు

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

ప్రజలకు రక్షణ, భద్రత భావం కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస రావు అన్నారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామయ్య కాలనీలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మొత్తం 25మందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి, ఇళ్లను సోదాలు చేశారు. వాహన పత్రాలు సరిగా లేని 25 వాహనాలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు రక్షణ, భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి, నేరాల నియంత్రణ, ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడూ, ఏ సమయంలో అయిన అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించడం కోసమే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పించారు. కొత్తవారు అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామగుండం ఎస్ఐ వెంకట్, అంతర్గం ఎస్ఐ సంతోష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని సీఎంకు లేఖ

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజక వర్గంలో వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం, 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి 25 కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో 50,000 మంది ఇన్సూరెన్స్ పర్సన్ జనాభా అవసర ఉందని, ఈ ప్రమాణాల ప్రకారం, రామగుండానికి 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి కేటాయించబడిందని తెలిపారు. ఈ విషయంలో, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రామగుండం మండలం, రామగుండం గ్రామ శివారు వద్ద ఉన్న 5 ఎకరాల స్థలాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, సాధ్యాసాధ్యాల కోసం ప్రతిపాదిత భూమిని పరిశీలించడానికి సైట్ ఎంపిక కమిటీ కూడా ఏర్పాటు చేయబడిందని తెలిపారు. స్థల ఎంపిక కమిటీ ఇటీవల కనుగొన్న దాని ప్రకారం, ఈ ప్లాట్‌ను గతంలో రామగుండం మున్సిపాలిటీ డంపింగ్ యార్డుగా ఉపయోగించుకున్నదని, అసంపూర్తిగా వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ఇప్పటికీ ఉందని వెలుగులోకి వచ్చిందని, అదనంగా, ప్రతిపాదిత భూమికి సమీపంలో రెండు శ్మశాన వాటికలు ఉన్నాయని, తనిఖీ తేదీ నాటికి, సైట్‌కు నేరుగా ప్రవేశం లేదని మరియు దానిని చేరుకోవడానికి మునిసిపల్ పార్కు గుండా నడవాలని కమిటీ పేర్కొందని తెలిపారు. ఈ సవాళ్లను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన చర్యలు తొందరగా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణ పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్కతో చర్చకు తేవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరినట్లు తెలిపారు.

పెద్దపల్లి ఎస్ఐపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

తనను అకారణంగా తహశీల్దారు ముందు బైండోవరు చేసిన పెద్దపల్లి సబ్ ఇన్స్పెక్టరు మహేందర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరుతూ సుల్తానాబాద్ కు చెందిన కౌలు రైతు ఆరెపల్లి రాకేష్ అనే యువకుడు ఎస్సీఎస్టీ కమీషనరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో రాకేష్ మాట్లాడుతూ హనుమంతునిపేటకు చెందిన మాధవరావు అనే రైతు భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా, సిదిరాల రాజేశ్వరావు, కడారి లక్ష్మి, ఎరువెళ్ళి వేణుగోపాల్ అను వ్యక్తులు తమ అనుచరులతో కలిసి తనపై దాడికి ప్రయత్నించి, తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ మహేందర్ తగు విచారణ జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించి, తనను దుర్భాషలాడి, తహసీల్దారు ముందు బైండోవరు చేసాడని ఆవేదన వ్యక్తం చేశాడు. న్యాయం కోసం రాష్ట్ర డిజిపికి సైతం ఫిర్యాదు చేసినట్లు రాకేష్ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

ఉద్యమకారుల త్యాగాలు గుర్తించండి

నవతెలంగాణ-ఓదెల

ఉద్యమకారుల త్యాగాలను గుర్తించా లని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు. ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని ప్రెస్ క్లబలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం రాత్రనక పగలనక పోరాడి అనేక త్యాగాలు చేశారని, వారికి కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సతురి రాజేశం, కాంతల సమిరెడ్డి, మల్లయ్య వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

శ్రీపదాలు తతీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

కవయిత్రి అనూశ్రీ గౌరోజు రూపకల్పన చేసి సాహిత్య ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీపదాలు లఘుకవితా ప్రక్రియ తతీయ వార్షికోత్సవ వేడుకలు అంతర్జాలం వేదికగా ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ కవి విమర్శకులు దాస్యం సేనాధిపతి, దాస్యం లక్ష్మయ్య మాట్లాడారు. శ్రీపదాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వేముల వరలక్ష్మి, ముత్తుకూరి శ్రీకాంత్, రామమోహన్ కటారి సత్యసుధ ఎలిగేటి శ్రీలతలను కూడా అభినందించారు. ప్రధాన అడ్మిన్ జేవీ రాజు, కో అడ్మిన్ స్వాతి కష్ణ సన్నిధి, జూపూడి సుధారాణి, కళ్యాణి, రామ్, కిరణ్ పోడిశెట్టి, గీతాశ్రీ, సమూహ సభ్యులు పాల్గొన్నారు.

ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలని వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్‌లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు అందించాలని, కార్మికులను క్రమబద్ధీకరించాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు రామగుండం కార్పొరేషన్ అవుట్ సోర్స్ వర్కర్స్ జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో జేఏసీ నాయకులు బండారి రవి ,శశి కుమార్, ఆడెపు శ్రీనివాస్, అశోక్ ,రాజబాబు ,ఈసబ్, ఉమా మహేశ్వర్, మెట్టు శీను, ఉదయ్, సునీల్, కనకయ్య, రాయమల్లు ఉన్నారు.

ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి 118455.21 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిడెట్ కర్మాగారం (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి జులై, 2023లో 118455.21 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసినట్లు సిజిఎం సుధీర్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో తెలంగాణకు 44345.88 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్‌కు 16048.53 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 25730.01 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 13450.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 10222.29 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 8657.91 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు వివరించారు. కర్మాగారం నుంచి పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో యూరియా ఉత్పత్తులు జరుపుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించడం జరిగిందని, మార్చి 22, 2021 నుంచి ఆర్ఎఫ్‌సిఎల్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్ఘడ్ రాష్ట్రాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.

కార్మికులకు ఆదాయ పన్ను ప్రభుత్వమే చెల్లించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై మంగళవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఇచ్చిన హామీని నెరవేర్చడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, పెంచాల వెంకటు స్వామి, తాట్ల లక్ష్మయ్య, జెల్ల తిరుపతి, పోతరవేణ విజయ్ కుమార్, ఎల్లావుల కోటయ్య, ఆరెల్లి వెంకటరాజం, ఎర్రవెల్లి రమేష్, బండారి శ్యాంసుందర్, చెన్నూరి రమేష్, గొడుగు సమ్మయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న యాదగిరి సత్తయ్య

బీఎస్పీ నాయకుల నిరసన

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం మాంచెస్టర్ ఆఫ్ ఇండియానా... లేక డస్ట్ బిన్ ఆఫ్ ఇండియానా అని స్థానిక మేయర్‌ను బీఎస్పీ రామగుండం నియోజక వర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్న కుమార్ సూటిగా ప్రశ్నించారు. గోదావరిఖని గంగానగర్ శివారు ప్రాంతం, గోదావరి నది తీరంలో రామగుండం కార్పొరేషన్ అధికారులు చెత్తను డంప్ చేయడం పట్ల బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ముక్కులు మూసుకొని మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ సది, నాయకులు తోకల స్వామి, బిస్వాస్, తోకల చంద్రయ్య, గోపాల్, తోకల గోపి, గణేష్, తోకల మధు, గంగవ్వ, కమల తదితరులున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకుల

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తా

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని రామగుండం కార్పొరేషన్ ఆటో అసోసియేషన్ కార్యాలయం అడ్డా వద్ద ఏర్పాటుచేసిన ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. అనంతరం శ్రీ విఙ్ఞరాజా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బస్టాండ్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కడార్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆసంపెల్లి తిరుపతిలు ఎన్నికయ్యారు. అనంతరం సీనియర్ డ్రైవర్లు చిట్టి పెల్లి రాజయ్య, ఎండి షరీఫ్, కూనారపు ప్రసాదలను ఆయన ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ స్వరూప రామస్వామి, ట్రాఫిక్ సిఐ .ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

5న భవన నిర్మాణ కార్మికుల సదస్సు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని భవన నిర్మాణ కార్మికుల సమైఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామి మాట్లాడుతూ కార్మికుల ఇన్సురెన్సును మరో 3లక్షలు పెంచడం,10లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనపై చర్చించేందుకు ఆగస్టు 5 న జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో మండల భవన నిర్మాణ కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు కుక్క మల్లేష్,కో కన్వీనరు మిట్టపల్లి సతీష్, నాయకులు కాదాసి శ్రీనివాస్,ఎండి హసన్ అలి, నారాయణ,చాట్ల రమేష్,కార్మికులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-గోదావరిఖని:
అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా ప్రకటన చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు. ఆగస్టు 4న కార్మిక గర్జనను విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సింగరేణి రైల్వే కార్మికుల వద్ద కార్మిక గర్జన పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అసెంబ్లీలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 4న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఛలో హైదరాబాద్ కార్మిక గర్జనను విజయ వంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శంకర్, మాట్ల సమ్మయ్య, శనిగరపు కష్ణ, గుండ్ల పోశం, జన్నారపు మధు, గాజుల రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అభివృద్ధికి ఆమడ దూరంలో రామగుండం నగరం

- వంద కోట్ల నిధులను విడుదల చేయాలి
- కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ నిరసన

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం మున్సిపల్ కార్పోరేషన్లో నిధులు లేక అభివద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఇస్తానన్న 100 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం గేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్‌కు ఇస్తామన్న 100కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి అభివద్ధికి సహకరించాలని, ఇక్కడి ఎమ్మెల్యే అసమర్థత వల్ల కార్పొరేషన్ అభివద్ధికి నోచుకోలేకపోతున్నదని, కేసీఆర్, కేటీఆర్ వద్దకు వెళ్లి సెల్ఫీలకే పరిమితమైన ఈ ఎమ్మెల్యే, కార్పోరేషన్ అభివద్ధికి 100కోట్ల నిధులను మంజూరు చేయించాలని, లేని పక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొ రేషన్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, విజయానంద్, పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, సనా ఫక్రుద్దీన్ ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రిటైర్డు ఉద్యోగుల ఉచిత వైద్య సౌకర్యాలపై వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:
కూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు మాధవరం కష్ణారావు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్రలో భాగంగా మంగళవారం పాత బోయినపల్లి, సమతానగర్ కాలనీకి వచ్చిన సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఉచిత వైద్య సౌకర్యాలు హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించిననట్లు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను వివరణాత్మకంగా ఆయన తెలియజేయగా, వెంటనే స్పందించి, సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోయేందుకు ఒక ఉత్తరం వ్రాస్తానని హామీ ఇచచ్చారని తెలిపారు. దీంతో రిటైర్డ్ ఉద్యోగుల తరఫున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈవీఎంలను పరిశీలించిన టీడీపీ నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్నికల ప్రక్రియపై రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన కోసం ఏర్పాటు చేసిన ఈవిఎంలను టీడీపీ రామగుండం ఇన్‌చార్జి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయ కులు పరిశీలించారు. పనితీరుపై రెవెన్యూ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. నాయకులు కోటగిరి పాపయ్య, సంగేపు రాజు, నగునూరి రాజయ్య, ఎండీ వాజీద్, రవీందర్, మల్లయ్య ఉన్నారు.

చలో కలెక్టరేట్ కార్యక్రమానికి బీఎస్పీ మద్దతు

నవతెలంగాణ-మంథని
మంథని పట్టణంలో 28 రోజుల నుంచి గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం డి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ, మంథని అడ్మిని స్ట్రేట్ ఆఫీసర్ తూము రవీందర్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ మహిళ కన్వర్ కుమ్మరి సవిత, నియోజకవర్గ అద్యక్షులు రామిల్ల రాకేష్, కోశాదికారిబొంద్యాల్, మంథని సెక్టార్ అద్యక్షులు కాసిపేట రాజ్‌కుమార్, నాయకులు రినుకుంట్ల మల్లేష్, రాజబాబు,బూడిద . గట్టయ్య, బోంకురి.అజయ్, వీరబాయి, రాజేందర్ బీజేపీ నాయకులు బూడిద రాజు, అరే ఓదెలరేపాక, శంకర్, కాసిపేట సంతోష్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నియోజవర్గ ప్రజలు చల్లగా ఉండేలా దీవించాలి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజక వర్గ ప్రజలు చల్లగా ఉండేలా దీవించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. సోమవారం రాత్రి వరంగల్, కాజీపేట పట్టణంలోని ప్రఖ్యాత ఖుష్రు పాషా సాహెబ్ హజరత్ మాషుక్ రబ్బాని దర్గాను ఆయన సందర్శించారు. హజరత్ మాషుక్ రబ్బాని దర్గా వంశస్థులు బడే సాహెబ్ బాబా చోటే సాహెబ్ ఆశీస్సులు తీసుకున్నారు.

11వ ఇంక్లయిన్ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిడికె 11వ ఇంక్లయిన్ డెలిగేట్ల సమావేశం సోమవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో ఎం.సంపత్ అధ్యక్షతన జరిగింది . సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కన్వీనర్ ఆరెల్లి పోషం లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి మహాసభలు ఈ నెల 13 న మరియు కేంద్ర మహాసభలు ఈ నెల 25 నుంచి 27వరకు గోదావరిఖని లో జరుగుతున్న సందర్భంగా ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్లు, ఓసిపి 5 లలో ఏఐటీయూసీ ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగాగానే జిడికే 11వ ఇంక్లయిన్ ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఫిట్ కార్యదర్శి గా మోదుగుల సంపత్, సహాయ కార్యదర్శి గా గొడిశెల నరేశ్, రిలే ఏం షిఫ్ట్ కార్యదర్శులుగా కఅరఉపఅకల స్వామి, డి.సారయ్య, ఎం.డి.హుస్సేన్, రిలే బి షిఫ్ట్ కార్యదర్శులుగా అంగిడి రమేష్, మల్లేశ్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, రిలే సి షిఫ్ట్ కార్యదర్శులుగా కుక్కల శ్రీనివాస్ , ఎం.చక్రపాణి, దుర్గం శంకర్, రిలే డి షిఫ్ట్ కార్యదర్శులుగా ఆరెల్లి రాజేశ్వరరావు, మందల కిరణ్, కత్తుల మల్లేశ్ తో పాటు 50 మంది డెలిగేట్స్ ను ఎన్నుకున్నారు. నూతన ఫిట్ కమిటీ గనిపై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని యాజమాన్యం దష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కషి చేయాలని, అదేవిధంగా సింగరేణి లో యూనియన్ బలోపేతం చేసేందుకు డెలిగేట్స్ కషి చేయాలని పేర్కొంటూ నూతన కమిటీ కి నాయకులు అభినందనలు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్ , క్లరికల్ వింగ్ నాయకులు సిద్ధమల్ల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇనుముల రాజమౌళి, కళాకారులు రొంటాల లింగయ్య, నాయకులు జక్కుల శ్రీనివాస్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు


కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మంథని
తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగుల కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్త సమ్మెకు మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపి , కార్మికులతో కలిసి మంథని ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. మంథని మండల కేంద్రంలో పంచాయితీ కార్మికుల సమ్మెలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనిమద్దతు తెలిపి వారి డిమాండ్స్ తెలుసుకొని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓకు వినతి పత్రం సమర్పించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆర్డీవోను కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతగ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం రూ.19.000/- చెల్లించాలన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులకు పది లక్షల ప్రమాద భీమా వర్తింపు చేయాలని, ఆదివారం సెలవు ప్రకటించాలని, సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్,అజీమ్ ఖాన్,ఎరుకల ప్రవీణ్,సింగల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్,బూడిద.శంకర్, పేరవేణ లింగయ్య యాదవ్, మంథని రాకేష్, దొర గొర్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య,కేశెట్టి శ్రీనివాస్, మంథని సమ్మయ్య, బండారి తిరుపతి, పొన్నగంటి రమేష్, ఆగే రమేష్, ఆకాష్, పోగుల సాగర్, అరేల్లి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్దంపేటలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-గోదావరిఖని:
అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ నాయకత్వంలో పెద్దంపేట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊరేటి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ సెక్రెటరీని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దంపేట గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊరేటి మహేష్ మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మినరల్ వాటర్ ప్లాంట్ ఉండడం ద్వారా ప్రజలందరూ కూడా మినరల్ వాటర్ తాగుతూ పూర్తిగా అదే వాటర్ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన మోటారు రిపేర్‌కి రావడంతో కనీసం పాలకవర్గం రిపేర్ చేయించకపోవడం చాలా బాధాకరమని, వెంటనే యుద్ధ ప్రాతిపదికన మోటార్లు రిపేర్ చేయించి పెద్దంపేట గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ మంచినీటి సౌకర్యాన్ని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు తమననేని కుమార్, కోట, ఉప్పల వెంకటేష్, బీరెల్లి పశాంత్, శ్రీనివాస్, లచ్చయ్య తదితరులున్నారు.


వినతి అందజేస్తున్న నాయకులు

మత్స్యశాఖ జిల్లా డైరక్టంక్‌కు సన్మానం

నవతెలంగాణ-మంథని
ఇటీవల పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు, పెద్దపల్లిజిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ ను బోయిన్ పేట్ ముదిరాజ్ కులసంఘం నాయకులు,ఘనంగా సన్మానించారు. బోయిన్ పేట్ ముదిరాజ్ కుల పెద్దలు పోలు కనుకరాజ్,సబ్బని సమ్మయ్య,పోతరవేని లక్ష్మిరాజం,కాయితి సమ్మయ్య,పోలు శివ,గుండా రాజబాబు, గుండా.రాజు, అట్టెం రాజు,గుండా సాగర్,మబ్బు నాగరాజు, నరేడ్ల కిరణ్,సుంకరి జగదీష్, పోతరవేని నడిపి రాజు,గుండా రాజు, రాజేష్, ముదిరాజ్ కుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-మంథని
మంథని మున్సిపాలిటీ ప్రాంతంలో చాలా సంవత్సరాల క్రితం బస్టాండ్ ముందు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ లో మరమత్తులు లేక షాప్ యజమానులు వర్షాల వల్ల లీకేజీలతో తీవ్రంగా నష్టపోతున్నందున షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మత్తులకు ఏదైనా నిధుల నుండి వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ప్యాక్స్ ద్వారా వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల రీత్యా షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు కోసం నిధులు కేటాయించాలని శ్రీధర్‌బాబు కోరారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కాంగ్రెస్ నాయకులు ఎండి.రహీం మంగళవారం కలిసి వినతి పత్రం అందజేసి కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరద నీటితో శ్రీనగర్ కాలనీ నుండి మల్కాపూర్ కి వెళ్లే రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, మరమ్మత్తులు జరిపి 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని కోరారు. శాలపల్లి గ్రామం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మంథని:
ఆకతాయిల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీమ్ అన్నారు. మంగళవారం మంథని ప్రభుత్వ బాలికల కళాశాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఎవరైనా బాలికలను వేధిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.షీటీం ఇంచార్జి, ఏఎస్‌ఐ మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏమన్నా సమస్యలు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరైనా ఇబ్బందులు పెడితే 6303923700 అనే నంబర్ కు కాల్స్ లేదా వాట్స్ అప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

కెప్టెన్ బుర్ర మధుసూదన్‌రెడ్డికి ప్రతిష్టాత్మక లీడర్‌షిప్ అవార్డు

నవతెలంగాణ - తిమ్మాపూర్

శాతవాహన లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యుడిగా 2003లో లయనిజం సేవాసంద్రంలో స్వచ్ఛందంగా చేరి రెండు దశాబ్దాలుగా సేవ చేస్తున్న శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, విశ్రాంత ప్రధానాచార్యుడు బుర్ర మధుసూదన్‌రెడ్డికి తాజాగా లీడర్‌షిప్ అవుట్‌స్టాండింగ్ అవార్డు అందుకోవడం ముదావహంగా ఉందని శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. అవుట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ అవార్డును హైదరాబాదులో జరిగిన అంతర్జాతీయ డైరెక్టర్ లయన్ గట్టమనేని బాబురావు సిఎ6 ఏరియా లీడర్ లయన్ రుమాళ్ల సునీల్ కుమార్, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ ఎం.విద్యాసాగర్‌రెడ్డిల చేతుల మీదుగా అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న బుర్ర మధుసూదన్‌రెడ్డి

ఆలయానికి మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి పట్టణంలోని 8వవార్డు పరిధిలోని మొట్టమొదటి హనుమాన్ ఆలయానికి మంగళవారం వార్డు కౌన్సిలర్ రాజన్నల ప్రణీతరాజు ఆధ్వర్యంలో చొప్పదండి కురుమ సంఘం నాయకులతో కలిసిమైక్ సెట్‌ను అందజేశారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మైక్ సెట్ అందజేసిన కౌన్సిలర్‌కు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చొప్పదండి కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు గుంటి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పెద్ది బక్కయ్య, పెద్ది శంకర్, కురుమ యువజన సంఘం అధ్యక్షుడు జిట్టకుమార్, ఉపాధ్యక్షుడు నిట్టు మునేష్, కేవైసీఎస్ మండల అధ్యక్షుడు బైర కనుకయ్య, నిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు

ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి



నవతెలంగాణ-కరీంనగర్ : ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని స్థానిక గణేష్ నగర్ ఆటో స్టాండ్-1 వద్ద కేక్ కటింగ్ చేసి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆటో డ్రైవర్లు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కరీంనగర్ జిల్లా పబ్లిక్, ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు పున్నం రవి, కార్యదర్శి చెలికాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి రూ.10,000 ఇస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు కూడా సహాయం చేయాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం సవారి యాప్ ద్వారా అక్కడ డ్రైవర్లకు ఉపాధి చూపుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా సవారి యాప్ పెట్టి డ్రైవర్లకు ఉపాధి చూపాలని కోరారు. ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టే రాపిడో బైక్ యాప్ రద్దు చేయాలని, పెట్రోలు, డీజిల్, గ్యాస్, గ్రీన్ టాక్స్ ఇన్సూరెన్స్ చార్జీలు తగ్గించాలని, పెనాల్టీలు రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొలిపాక శ్రీనివాస్, సముద్రాల రాము, ఎలా మల్లేశం, అనంతొజు రమేష్, దయ్యాల శ్రీనివాస్, అంగడి వెంకటేష్, పరుశురామ్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవవేడుకలు

నవతెలంగాణ - శంకరపట్నం : శంకరపట్నం మండల కేంద్రంలో వివిధ ఆటో సంఘాల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్, జాగృతి యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ రాసమల్ల శ్రీనివాస్ ఆటో డ్రైవర్ సంఘ నాయకులకు శాలువాలు కప్పి సన్మానించారు. వివిధ ఆటో సంఘాల అధ్యక్షులు వంగ బిక్షపతి, దొమ్మెటి వెంకటస్వామి, యండి మూజీద్, నాయకుకు గుర్రం శ్రీనివాస్, గొడిశాల సదానందం, రాచర్ల సమ్మయ్య, అశోక్, కిషోర్, రాజు, బిక్షపతి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

24గంటల త్రీఫేస్ కరెంట్ ఇవ్వాలి



నవతెలంగాణ - రామడుగు : 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని పద్మశాలి పవర్ లూం కార్మికులు టీఎస్ఎన్పీడీసీఎల్ గుండి సెక్షన్ ఏఈకి వినతి పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా త్రీఫేస్ కరెంట్ లేక, నాణ్యమైన 24 కరెంట్ రాక నానా ఇబ్బందులకు గురవుతున్నామని, పనిలేక పస్తులుంటున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు వేముల నర్సయ్య, వేముల మల్లేశం, వేముల లక్ష్మీపతి, సామల మనోహర్, వేముల గణేశ్, తేళ్ల మధు, అంకాలపు పోచయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత పదవులు అధిరోహించాలి

మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంత రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్ : విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించి నవ భారత నిర్మాణానికి కృషి చేయాలని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలో విద్యార్థులకు స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించగా గెలుపొందిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్, కల్చరల్, జనరల్ కెప్టెన్స్, హౌస్ గ్రూప్ కెప్టెన్, వైస్ కెప్టెన్‌లు మంగళవారం పాఠశాలలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరెడ్డి హాజరై ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సాచెస్‌లను ప్రదానం చేశారు. మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో మున్సిపల్‌లో డ్రైడే..

నవతెలంగాణ - హుజురాబాద్



హుజురాబాద్ 16వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటిని నిలువ ఉండకుండా చూసుకోవాలని ఆమె కోరారు. శిథిలావస్థలో ఉన్న భవనంలను గుర్తించి వాటిని కూలగొట్టాలని, ఇండ్ల యజమానులకు తెలుపాలని ప్రణాళిక విభాగ సిబ్బందిని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ మారెపెల్లి సుశీల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ యం.కిషన్‌రావు పాల్గొన్నారు.

నూతన నియామకం



నవతెలంగాణ - గన్నేరువరం : మండలంలోని గునుకుల కొండాపూర్ అనుబంధ గ్రామం చొక్కల్లపల్లెకు చెందిన గుడేల్లి మల్లేశం జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తన నియామకానికి కృషిచేసిన మత్స్య కార్మిక సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉత్తం శ్రీనివాస్‌కు, సేవా సమితి సభ్యులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

కదనభేరి సభకు తరలిన విద్యార్థులు

నవతెలంగాణ - గన్నేరువరం : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సికింద్రాబాద్‌లో చేపట్టిన తెలంగాణ విద్యార్థుల కదనభేరి సభకు మంగళవారం మండల కేంద్రం నుంచి ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు తరలివెళ్లారు. ఏబీవీపీ పూర్వ కార్యకర్త అనిల్‌రెడ్డి, కూన మహేష్, సిరిగిరి అంజి, మఠం రాజు, సిరిగిరి భాస్కర్, దేశరాజు అనిల్, బత్తిని ప్రసాద్, కురపటి అంజి, పత్రి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులు, కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ - ఇల్లందకుంట : ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలు, రోడ్లను మంగళవారం ప్రభుత్వం విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రోడ్లు దెబ్బతిన్నాయని, పంటలు నష్టపోయామని, ఇండ్లు, పాఠశాలలోకి వరద నీరు వచ్చి నిత్యవసర సరుకులు కొట్టుకుపోయాయని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను, కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఆయన వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సిరిసేడు, పాతర్లపెల్లి సర్పంచులు ఎండి.రఫీఖాన్,



రామ్‌మల్లయ్య, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి ఎక్కటి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



నవతెలంగాణ - తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని మొగిలిపాలెం, నేదునూరు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. నేదునూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆయన పలువురికి నివేశన స్థల పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లూరి శంకర్, ఎంపిటిసి కనకం కొమురయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ల్యాగల వీరారెడ్డి, బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, వెంకటేశ్వరరావు, అంజయ్య, ఉమా, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కండ్ల కలక కేసులపై జూమ్ మీటింగ్



నవతెలంగాణ - కరీంనగర్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులతో జిల్లాలో అక్కడక్కడ కండ్లకలక కేసులు వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యలు, నివారణ చర్యలు గుర్చి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి జూమ్ మీటింగ్ నిర్వహించారు. పాఠశాలలో, హాస్టల్స్‌లో, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు కండ్ల కలక వచ్చిన పిల్లలను వేరు చేసి తగిన విధంగా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినన్ని మందుల నిల్వలు కూడా ఉంచుకోవాలన్నారు. కండ్ల కలక వ్యాధి మీద ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కండ్ల కలక వచ్చిన వారు వాడిన దుస్తులను, టవల్స్‌ని, చేతి రుమాల్‌ను ఇంకొకరు వాడకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ జ్యోతి, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని మహాత్మానగర్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. కరీంనగర్ రూరల్ సిడిపిఓ సవిత, ఏసిడిపిఓ సరస్వతి హాజరై మాట్లాడారు. అనంతరం బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ - వీణవంక : మండలంలోని బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ శరత్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందింది. కాగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం శరత్‌రెడ్డిని పరామర్శించారు. ఆయనవెంట వీణవంక, జమ్మికుంట జెడ్పీటీసీలు మాడ వనమాలసాధవరెడ్డి, శ్రీరాంశ్యాం, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అడిగొప్పుల సత్యనారాయణ, గాజుల రాజయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

'టెట్‌తో సంబంధం లేకుండా డీఎస్సీ నిర్వహించాలి'

నవతెలంగాణ - వీణవంక : టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష)తో సంబంధం లేకుండా డీఎస్సీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ.సాహెబ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్‌తో కాలయాపన చేస్తుండడంతో బీఈడీ చేసిన చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, వారిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని బీఈడీ చేసిన వారిని డీఎస్సీలో అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

సీఎం కేసీఆర్‌కు ఆర్టీసీ కళాబృందం తరపున కృతజ్ఞతలు

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్‌టీసీ)ను ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకన్న నిర్ణయంతో ఆర్టీసీలో ఉన్న కార్మికుల ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నామని సీఎం కేసీఆర్‌కు మా ఆర్టీసీ కళాబృందం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కరీంనగర్ ఆర్టీసీ టూ డిపో కళాబృంద సభ్యులు కేంసారపు కోమల తెలిపారు. సీఎం కేసీఆర్ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, ప్లానింగ్‌బోర్డు వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్‌కు ధన్యవాదాలు చెప్పారు.

పోటీ పరీక్షల అభ్యర్థులకు సహకారం అందిస్తాం

కరీంనగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్



నవతెలంగాణ - మానకొండూర్ : వివిధ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. మండలంలోని గట్టుదుద్దేనపల్లి గ్రామంలో నూజివీడు సీడ్స్ సంస్థ యాజమాన్యం సౌజన్యంతో గ్రామ సర్పంచ్ దేవ సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గ్రామ శాఖ గ్రంథాలయ భవనాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనాన్ని పబ్లిక్ రీడింగ్ రూంగా తీర్చిదిద్ది సరిపడా ఫర్నీచర్, బుక్స్, దినపత్రికలు, విద్యార్థులకి కావాల్సిన కాంపిటీషన్ బుక్స్‌తో పాటు అన్ని రకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తామని, అన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. అనంతరం అనిల్‌గౌడ్‌ను గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ దేవ సతీష్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సుడా డైరెక్టర్ నేతి రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కోల నాగరాజు, ఆకుల బాపురావు, పాంద్రాల కనకరాజేశం, మడ్డి నాగరాజు, రామయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం విప్లవాత్మక నిర్ణయం

కరీంనగర్ మేయర్ సునీల్‌రావు



నవతెలంగాణ - కరీంనగర్

ఆర్టీసీ కార్మికుల శ్రమను గుర్తించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చాలా విప్లవాత్మక నిర్ణయమని మేయర్ యాదగిరి సునీల్‌రావు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉద్యోగులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై ఆర్టీసీ కార్మికులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆర్టీసీ కార్మికులకు స్వీట్లు తినిపించి, సంబరాలు చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సంఘ నాయకులు మల్లేషం, డిపో మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోనే కొనసాగుతా.. అవకాశమిస్తే పోటీ చేస్తా

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్

నవతెలంగాణ - మానకొండూర్



ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా సర్వేల పేరిట తనపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానకొండూరు నియోజకవర్గ ప్రజలు నమ్మవద్దని మానకొండూరు మాజీ శాసనసభ్యుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్ అన్నారు. మంగళవారం మోహన్ తన సందేశాన్ని వీడియో ద్వారా మీడియాకు విడుదల చేశారు. కొంతమంది నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారానికి తెరలేపారని, నియోజకవర్గ ప్రజలకు ఫోన్ చేస్తూ బీజేపీ మానకొండూరు అభ్యర్థిగా చిత్రీకరించే విధంగా సర్వేలు చేస్తున్నారని, ఇందులో ఏ మాత్రం నిజం లేదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసే నిందుతులపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ఇలాంటి దుష్ప్రచారాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు తిప్పి కొట్టాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశిస్తే మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు.

కరీంనగర్ కలెక్టర్‌ను కలిసిన ఒలంపిక్, క్రీడా సంఘాల బాధ్యులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఒలంపిక్, క్రీడా సంఘాల బాధ్యులు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.గోపిని మంగళవారం ఆయన కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ఒలంపిక్, ఉమ్మడి క్రీడా సంఘాల బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. జిల్లాలోని క్రీడారంగ పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రాంతీయ క్రీడా పాఠశాలలు మూడు ఉండగా కరీంనగర్‌లో ఒకటి ఉందని, పాఠశాలలో సుమారు నాలుగేళ్లుగా కోచ్‌ల సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్‌రెడ్డి, కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షుడు నిరంజనాచారి పాల్గొన్నారు.

గుడిలో చోరీ

నవతెలంగాణ - తిమ్మాపూర్



వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై ప్రమోద్‌రెడ్డి

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో ఇటీవల నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో దొంగలు పడి పలు వస్తువులను దొంగలించారు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ ఎస్సై ప్రమోద్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదెలు, గుడి చైర్మన్ పొలం అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షుడికి ఘనస్వాగతం

నవతెలంగాణ - తిమ్మాపూర్

నేతకాని మహర్ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్‌కు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆ సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, జగిత్యాల జిల్లా ప్రెసిడెంట్ దుర్గం రవీందర్, దుర్గం అశోక్, గోదరి సంతోష్, దుర్గం రాజ మల్లయ్య, గోదరి రవి కుమార్, గోదరి కనకయ్య పాల్గొన్నారు.

'ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న ఎమ్మెల్యే'

నవతెలంగాణ - తిమ్మాపూర్



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సుస్మిత

ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులను మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అవమానిస్తున్నారని మొగిలి పాలెం సర్పంచ్ మోరపల్లి సుస్మిత ఆరోపించారు. తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా సంఘం భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరురాలైన తనకు సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఈ క్రమంలో గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ మోరపల్లి సుస్మితరమణారెడ్డి శంకుస్థాపన చేశారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆర్టీసీ కార్మికులతో పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ బస్ డిపోలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. టీఎస్ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ ఎంపీపీ ఇరుమల రాణిసురేందర్‌రెడ్డి, డిపో మేనేజర్ పి.అర్పిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన రాజమల్లుకు సర్పంచ్ అటికం శారదశ్రీనివాస్ మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య, గుంటుక రంగయ్య, గుంటుక రమేష్, అనుమండ్ల రాజేశం, కాళిదాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు జమ్మికుంట గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ - జమ్మికుంట



రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జమ్మికుంట గురుకుల కళాశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. మంగళవారం కరీంనగర్లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో అండర్ 16విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్.వంశీ 100 మీటర్లలో బంగారు పతకం, 400 మీటర్లలో వెండి పతకం సాధించాడు. అండర్ 18 విభాగంలో జావలిన్ త్రోలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థి డి.అభిలాష్ వెండి పతకం సాధించారు. ఈ నెల7న హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. వారిని తెలంగాణ గురుకుల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్ సుమన్ అభినందించారు.

వేతనాలు పెంచాలని కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా




నవతెలంగాణ - కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూల్ హాస్టల్ నాన్ టీచింగ్ స్టాఫ్‌కి కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, కమిషనర్ దేవసేనకి వినతిపత్రం అందజేశారు. కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జె.వెంకటేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించినట్టు మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రమేష్ తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు అనుముల కిరణ్ కుమార్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుక, నాయకులు తనుజ, స్వాతి, బాబాయ్, సుజాత, నిర్మలా, వసంత, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ముందస్తు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ - రామడుగు



వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ముందస్తు చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు మంగళవారం రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. భారీ వర్షాలకు కోతకు గురై భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్ట రవిందర్, జిట్టవేణి అంజిబాబు, మొగుళ్ల ఎల్లయ్య, సింగసాని మల్లేశం, భరత్‌చారి, మునిగంటి శ్రీనివాసచారి పాల్గొన్నారు.